


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఢిల్లీలో పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు



మంగళవారం 13 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 54 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఉగ్రవాదుల క్రూరత్వానికి గుణపాఠం చెప్పాం

## మన తల్లుల సిందూరం దూరం చేస్తే.. ఏం జరుగుతుందో చేసి చూపించాం..: మోదీ

**న్యూఢిల్లీ, మే12 (అక్షరం న్యూస్)**

పహల్గామ్‌లో ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్ పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆపరేషన్ సింధూర్‌లో సాహసోపేతమైన ప్రదర్శన చేశారు.. మన బలగాలకు నా సెల్యూట్ అంటూ ప్రధాని మోదీ ప్రసంగం మొదలు పెట్టారు. సైనికుల సాహస, పరాక్రమాలు దేశ మహిళలకు అంకితమంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. పహల్గామ్ లో ఏప్రిల్ 22 ఉగ్రవాదులు.. పర్యాటకులను వారి కుటుంబ సభ్యుల ఎదుటే మతం పేరు అడిగి.. చంపారని.. ఇది క్రూరమైన చర్య అంటూ పేర్కొన్నారు.మన తల్లుల సిందూరం దూరం చేస్తే ఏం జరుగుతుందో చూపించామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదంపై పోరుమొదలుపెట్టాం.. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలు ధ్వంసం చేశామన్నారు. మన సైన్యం అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించింది.. రక్షణ దళాలు చేసిన సాహసం దేశానికి తలమానికమన్నారు.ఉగ్రదాడి తర్వాత దేశం ఒక్కటిగా నిలిచిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశామని.. ఉగ్రమూకలను మట్టుబెట్టామని తెలిపారు. ఉగ్రవాదులను భారత క్షిపణులు, డ్రోన్‌లు హతమార్చాయి.. గ్లోబల్

మిగతా 2లో..



# ముగిసిన భారత్-పాకిస్థాన్ డీజీఎంవోల చర్చలు..



**న్యూఢిల్లీ, మే12 (అక్షరం న్యూస్)**

సీజ్ ఫైర్ ఒప్పందం జరిగిన రెండు రోజుల తర్వాత ఇవాళ జరిగిన భారత్-పాకిస్థాన్ %ణ+మీ%ల చర్చలు ముగిశాయి. హాట్‌లైన్ ద్వారా భారత్-పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్ అధికారులు చర్చలు జరిపారు. సుమారు గంటపాటు కొనసాగిన డీజీఎంవోల భేటీలో కాల్పుల విరమణ విధివిధానాలపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. పలు ప్రతిపాదనలను ఇరు దేశాలు ఈ మీటింగ్ లో పెట్టినట్టు సమాచారం. ఈ చర్చల్లో ఇరు దేశాల డీజీఎంవోలు పాల్గొన్నారు. భారత్ నుంచి డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్‌ఘాయ్, పాక్ నుంచి డీజీఎంవో మేజర్ జనరల్ కాశిఫ్ అబ్దుల్లా సమావేశంలో పాల్గొన్నారు. కాగా, ఏప్రిల్ 22వతేదీన 26 మందిని పొట్టనబెట్టుకున్న పహల్గాం ఉగ్ర దాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద సంస్థల స్థావ...

మిగతా 2లో..

# మళ్లీ అడ్డంగా దొరికిన పాక్..



**న్యూఢిల్లీ, మే12 (అక్షరం న్యూస్)**

సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషించే క్రమంలో పాకిస్థాన్ తప్పుల మీద తప్పులు చేస్తోంది. తాజాగా ఆ దేశం మరో తప్పు చేస్తూ.. అడ్డంగా దొరికిపోయింది. అగ్రరాజ్యం అమెరికా ప్రకటించిన ఉగ్రవాది.. హాఫీజ్ అబ్దుర్ రవుఫ్‌ను మౌలానాగా చిత్రీకరించే ప్రయత్నాన్ని పాక్ చేసింది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదులకు పాకిస్థాన్‌లో ఇటీవల అంత్యక్రియలు

మిగతా 2లో..

# హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారండి..

## మన విజయాలను ప్రపంచానికి చాటి చెప్పండి-సీఎం రేవంత్!

**హైదరాబాద్ మే12 (అక్షరం న్యూస్)**

నానక్ రామ్ గూడ లో సొనాటా సాఫ్ట్ వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించుకున్న సందర్భంగా యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక %ూ×%ని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం

మిగతా 2లో..




### ఎంపీ ఈటల రాజేందర్‌పై మహేష్ కుమార్ గౌడ్

# సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ మే12 (అక్షరం న్యూస్)**

మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. ఇవాళ(సోమవారం) గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు

మిగతా 2లో..





# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత..

**హైదరాబాద్ మే12 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా నిందితులు వేర్వేరు దారుల్లో తరలిస్తునే ఉన్నారు. తాజాగా ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఇవాళ(సోమవారం) మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని

# 10 శాటిలైట్లు దేశాన్ని పహారా కాస్తున్నాయి: ఇస్రో

**న్యూఢిల్లీ, మే12 (అక్షరం న్యూస్)**

పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దులు తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని



# గవర్నర్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**హైదరాబాద్ మే12 (అక్షరం న్యూస్)**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి, భేటీ అయ్యా రు. ఇవాళ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు హైదరా బాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త తల నేపథ్యంలో దేశంలో నెలకొన్న తాజా పరిస్థి తులు, తెలంగాణలో భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూడా వీరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ పెండింగ్ పడుతూ వస్తున్న నేపథ్యం లో ఈ భేటీ రాజకీయం గానూ ఉత్కంఠగా మారింది.



# ఉగ్రవాదుల క్రూరత్వానికి గుణపాఠం చెప్పాం

టెర్రరిజానికి బహావల్పూర్ ఒక యూనివర్సిటీగా ఉంది.. అలాంటి వాటిని నేలమట్టం చేశామన్నారు. కేవలం మూడు రోజుల్లో పాకిస్తాన్ భయంతో వణికిపోయిందన్నారు.

ఉగ్రవాదుల క్రూరత్వానికి తగిన గుణపాఠం చెప్పాం
ఉగ్రవాదుల క్రూరత్వం భరించలేని స్థితికి చేరింది. కుటుంబం, కన్నబిడ్డల ముందే దయలేకుండా ప్రాణాలు తీశారు. మన తల్లుల సింధూరం చెరిపితే ఏం జరుగుతుందో చూపించామన్నారు. ఉగ్ర కురత్వానికి తగిన గుణపాఠం చెప్పామన్నారు మోదీ.

ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశాం
బైసరన్‌లో కుటుంబసభ్యుల మధ్యే 26 మందిని ఉగ్రమూక బలి తీసుకుందన్నారు మోదీ. మన తల్లుల బొట్టు చెరిపితే ఏం జరుగుతుందో చూపించామన్నారు. పాక్‌పై బాంబుల వర్షం కురిపించి భారత్ సత్తా ఏంటో చూపించామన్నారు. పాక్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశామన్నారు. బహావల్పూర్ గ్లోబల్ టెర్రరిజానికి యూనివర్సిటీ లాంటిదన్నారు. అందుకే టెర్రరిస్ట్‌లని చెండాడాం. ఆ వర్సిటీని నేలమట్టం చేశామన్నారు.
పాకిస్తాన్ ఎయిర్‌బేస్‌లపై బాంబుల వర్షం కురిపించాం
భారత డ్రోన్లు, మిస్సైళ్లు వాటికి నిర్దేశించిన టార్గెట్లను ఛేదించాయని మోదీ అన్నారు. పాకిస్తాన్ ఎయిర్‌బేస్‌లపై బాంబుల వర్షం కురిపించాయి. పాకిస్తాన్ వేటిని చూసుకుని గర్వంతో విర్రవీగుతుందో వాటిపై విరుచుకుపడ్డాయి. ఈ దాడులతో బెంబేలెత్తిపోయిన పాకిస్తాన్.. భారత్ డీజీఎంఓను సంప్రదించింది. పాకిస్తాన్ ప్రయోగించిన మిస్సైళ్లు, డ్రోన్లను భారత గగనతలంలోనే ముక్కలు, ముక్కలు చేసేశాయన్నారు. భవిష్యత్తులో పాకిస్తాన్ మరోసారి ఇలాంటి దుస్సాహసం చేయకుండా గుణపాఠం నేర్పామన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ తాత్కాలికంగా అమల్లోకి తీసుకొచ్చామన్నారు.

ఉగ్రవాదులు ఆ దేశంలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు
దశాబ్దాలుగా ఆయుధాలు చేతబట్టి ఉగ్రవాదులు ఆ దేశంలో స్వేచ్ఛగా తిరుగుతున్నారని, భారత్ తీసుకున్న ఈ చర్యతో పాకిస్తాన్ తీవ్రమైన నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయిందన్నారు. ఈ ఫ్రస్టేషన్ నుంచి భారత్ పై దాడి ప్రారంభించింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి భారత్‌లోని ఆలయాలు, గురుద్వారాలు, సామాన్యుల నివాసాలపై దాడులు చేసిందన్నారు.
ఒక్క దెబ్బతో ఉగ్ర నాయకులు చావుదెబ్బ
ఒక్క దెబ్బతో ఉగ్రనాయకులను చావుదెబ్బ తీశామని మోదీ అన్నారు. కుటుంబం, కన్నబిడ్డల ముందు దయలేకుండా ప్రాణాలు తీశారని అన్నారు. మన తల్లుల సింధూరం చెరిపితే ఏం జరుగుతుందో చూపించామన్నారు.
అందుకే ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదంపై పోరు

ఉగ్రవాదంపై కఠిన చర్యలు దేశంలోని ప్రతి ఒక్కరు నినదించాయని, మన దేశ మహిళల సింధూరాన్ని తుడిచేస్తే ఫలితం ఎలా ఉంటుందో చూపించాలని నిర్ణయించామని, అందుకే ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదంపై పోరు మొదలుపెట్టామన్నారు.

దేశంలోని మహిళలకు అంకితం చేస్తున్నాం
సైనిక బలగాల సాహసం, పరాక్రమాన్ని దేశంలోని మహిళలకు అంకితం చేస్తున్నామని మోదీ అన్నారు. అమాయక పర్యాటకులను వారి కుటుంబ సభ్యులు, పిల్లల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడి తర్వాత దేశంలోని అన్ని వర్గాలు, అన్ని పార్టీలు ఒకే స్వరంతో స్పందించాయని పేర్కొన్నారు. ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని నినదించాయి. మన దేశ మహిళల సింధూరాన్ని తుడిచేస్తే ఫలితం ఎలా ఉంటుందో చూపించాలని నిర్ణయించామని అన్నారు.

మన బలగాలకు నా సెల్యూట్ : ప్రధాని మోదీ
ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా మన బలగాలకు నా సెల్యూట్ అని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సింధూర్ అనంతరం మోదీ మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్‌లో సాహసోపేతమైన ప్రదర్శన చేశారన్నారు. పాక్‌కు వీపోటును వదలడం తప్ప గత్యంతరం లేదన్నారు.
ఆపరేషన్ సింధూర్ ప్రారంభమయ్యాక తొలిసారి ప్రసంగం చేయనున్నారు ప్రధాని నరేంద్ర మోదీ. దీంతో అందరి చూపు మోదీ ప్రసంగం పైనే ఉంది. ఏం మాట్లాడనున్నారనేదానిపై ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు దేశ ప్రజలు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తర్వాత మాట్లాడనున్నారు మోదీ.

భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రాత్రి 8 గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని మోదీ ప్రసంగించడం ఇదే తొలిసారి. పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఉద్రిక్తత ప్రారంభమైనప్పటి నుండి ప్రధాని మోదీ నిరంతరం చురుగ్గా ఉన్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత ఆయన నిరంతర సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. నిరంతరం ఆర్మీ చీఫ్‌లు, ఎన్ఎస్ఏ, సీడీఎస్ నుండి ఆపరేషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ చేసుకుంటూనే ఉన్నారు.

నాలుగు రోజుల ఉద్రిక్తత తర్వాత శనివారం భారతదేశం- పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ప్రకటించారు. దీని తరువాత సరిహద్దులో ఉద్రిక్తత తగ్గింది. ఉగ్రవాదులపై భారతదేశం చర్య తీసుకున్న తర్వాత తలెత్తిన పరిస్థితి రెండు దేశాల మధ్య వివాదం ప్రారంభమయ్యేలా ఉంది. కానీ ఈ వివాదం ఆగిపోయింది. అయితే ఈ కాల్పుల విరమణ కొనసాగుతుందా లేదా అనేది పాకిస్తాన్ సైన్యం కార్యకలాపాలు, డీజీఎంఓల మధ్య చర్చలపై ఆధారపడి ఉంటుంది.

# హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారండి..

గర్వకారణమన్నారు.

నెంబర్ 1 రాష్ట్రంగా...హైదరాబాద్ మహానగరం సాఫ్ట్‌వేర్ రంగంలో, లైఫ్ సైన్సెస్ రంగంలో ఇంకా అనేక రంగాల్లో జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని, అలాగే -రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు.

హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్స్..

తెలంగాణ రాష్ట్రం పోలీసింగ్, శాంతి భద్రతలు, ద్రవ్యోల్బణ నిర్వహణ, ఉద్యోగ సృష్టి, పన్ను వసూళ్లలో నంబర్ వన్‌గా ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 66 లక్షల మంది మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోందన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్స్, స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందన్నారు.

హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు..

ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటిగా పేరుపొందిన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని, ఇంకా మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లను తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందన్నారు. ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారాలని పిలుపిస్తూ.. మన విజయాలను ప్రపంచానికి చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# మళ్లీ అడ్డంగా దొరికిన పాక్..

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ అబ్దుర్ రవూఫ్ మౌలానాగా వ్యవహరించారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. అంతేకాదు.. ఈ ఆపరేషన్‌లో మరణించిన ఉగ్రవాదుల శవ పేటికలకు పాకిస్తాన్ జాతీయ జెండాలను చుట్టారు.
అదే సమయంలో హాఫీజ్ రవూఫ్ పక్కనే ఆర్మీ అధికారులు సైతం ఉన్నారు. అయితే మీడియా ముందుకు వచ్చే సమయంలో హాఫీజ్ టోపీ ధరించారు. ఆర్మీ అధికారులు సూచించిన మేరకే అతడు టోపీ ధరించాడనే చర్చ అయితే జరుగుతోంది. హాఫీజ్ రవూఫ్ చిత్రాలు బహిర్గతం కావడంతో.. భారత్ అధికారులు న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పందించారు. ఈ ఫోటోను వివరిస్తూ.. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని బహిరంగంగా ప్రోత్సహిస్తుందనడానికి ఇది తిరుగులేని రుజువు అని వారు కుండ బద్దలు కొట్టారు.
మరోవైపు హాఫీజ్ రవూఫ్ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. ఉగ్రవాద సంస్థలను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌పై సర్వత్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అంతేకాదు.. జైషే మహమ్మద్ మసూద్ అజార్ సోదరుడే ఈ హాఫీజ్ రవూఫ్. ఉగ్రవాదాన్ని బలోపేతం చేసేందుకు అతడు అధికంగా తోడ్పాటు అందిస్తారనే ఓ చర్చ అయితే చాలా కాలంగా నడుస్తోంది. అలాగే లష్కరే తోయిబా సంస్థ నిర్వహణ, ఆయుధాలు సమకూర్చడంలో హాఫీజ్ రవూఫ్ కీలక పాత్ర పోషిస్తారనే ప్రచారం నడుస్తోంది.
హాఫీజ్‌ను ఇలా చూపించడం ద్వారా పాకిస్తాన్ దృష్టి మరల్చే ప్రయత్నం చేసిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక ఈ అంశంపై భారత్ వెంటనే స్పందించి.. హాఫీజ్ వ్యవహారంలో పాక్ అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టింది. ఆ క్రమంలో హాఫీజ్ వివరాలను భారత్ సోదాహరణగా వివరించింది. అతడు ఎప్పుడు జన్మించాడు... అతని సీఎన్ఐసీ నెంబర్ సహా పలు వివరాలను సోదాహరణతో వివరించింది.

మరోవైపు హాఫీజ్ రవూఫ్.. లష్కరే తోయినా సంస్థ వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ ఆదేశాలకు అనుగుణంగానే పని చేస్తున్నాడని యూఎస్ ట్రెజర్ వెల్లడించింది. అంతేకాదు.. ఈ సంస్థలో చేరికలతోపాటు.. నిధులు సమకూర్చడంలో అతడు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడని స్పష్టం చేసింది. ఫలాహ్ ఈ ఇన్సియాత్ ఫౌండేషన్‌లో అతడు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాడని అమెరికా సోదాహరణగా వివరించింది.

## ఎంపీ ఈటల రాజేందర్‌పై మహేష్ కుమార్ గౌడ్

# సంచలన వ్యాఖ్యలు

తమ ప్రభుత్వం పడిపోతుందని ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరోక్షంగా బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు దండుకుని.. ఈ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు.

మాజీ మంత్రి హరీశ్‌రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందున వల్లనే రైతులందు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలో విలువ, గౌరవం లేకపోవడంతోనే కవిత మాట్లాడుతోందని అన్నారు. కడుపేపాకుల కవితను బీఆర్ఎస్‌లో చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు అరిగోస పడినప్పుడు కవిత మాట్లాడితే బాగుండేదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.

## హైదరాబాద్‌లో భారీగా

# డ్రగ్స్ పట్టివేత..

ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్ఎండీఏ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు.
పక్కా సమాచారంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజాయిని 56 ప్యాకెట్లలో నిందితులు ప్యాక్ చేశారని అన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటుందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు.

వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి చెప్పారు.
ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేరకు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధాన నిందితుడిగా గుర్తించామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కాన్‌గిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు చేర వేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాకిస్ట్ క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. రాంబాబును ఇంకా అదుపులోకి తీసుకోలేదని.. ఆయనను విచారించిన తర్వాత కీలక సమాచారం వెలుగులోకి వస్తుందని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వివేక్‌పై ఆల్రెడీ రెండు కేసులు ఉన్నాయని.. రాంబాబుపై భద్రాచలంలో రెండు కేసులు ఉన్నాయని వివరించారు. మల్కాన్‌గిరి అటవీ ప్రాంతంలో గంజాయిని ప్రత్యేకంగా ప్యాక్ చేస్తారని తెలిపారు. మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వివిధ మార్గాల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు.

## ముగిసిన భారత్-పాకిస్థాన్

# డీజీఎంవోల చర్చలు..

భారత సైన్యం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిపింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేసింది. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ తర్వాత మే 8, 9, 10 తేదీల్లో పాకిస్తాన్.. భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని డ్రోన్లు, క్షిపణి దాడులకు విఫలయత్నం చేయగా.. పాక్ కుట్రలను భారత సైన్యం తిప్పికొట్టింది. ఈ క్రమంలో తలెత్తిన ఉద్రిక్తతల మధ్య ఇరుదేశాలు పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ క్రమంలో డజన్ల కొద్దీ ప్రజలు మరణించారు.

# హిందువులను జైల్లో పెట్టి వేధిస్తున్నారు.

మీడియాతో మాట్లాడారు.

జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. కిషన్‌గంజ్ పేరుతో జిన్నారం మదర్సాలో ఉంటున్నది ఎవరని ప్రశ్నించారు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారని ఆరోపించారు. జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిన్నారం వ్యవహారంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

జిన్నారంలో ఏం జరుగుతుందో వెంటనే విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను నాలుగుసార్లు ఎంపీగా తాను అడిగినా సరైన సమాధానం ఎందుకు ఇవ్వలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. దేశద్రోహులను వెంటనే దేశం నుంచి పంపించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసిన ఇప్పటికి అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. హిందువులను జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిన్నారం, పటాన్‌చెరు మదర్సాల్లో చదువు చెప్పడానికి ఎక్కడి నుంచి తీసుకువచ్చారని ప్రశ్నించారు. జిన్నారం వ్యవహారంపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోతే హిందువులు విడుదలైన తర్వాత పోలీస్ స్టేషన్ నందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఏ కేసుల్లో వారిని అరెస్ట్ చేశారని నిలదీశారు. ఆ మదర్సా ఉనికి గురించి రేవంత్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు.

# 10 శాటిలైట్లు దేశాన్ని పహారా కాస్తున్నాయి: ఇస్రో

ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ అన్నారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ మాట్లాడుతూ.. భారతదేశపు 7,000 కిలోమీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి ఆయన వివరించారు.

"మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలి. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలి. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలి" అని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు, డ్రోన్ టెక్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా "పొరుగువారు" ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటున్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు.

కాగా.. భారత్, పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇస్రో ఉపగ్రహ నిఘా మరింత కీలకంగా మారుతోంది. సరిహద్దు ఘర్షణల ముప్పు, రియల్-టైమ్ ఇంటెలిజెన్స్ అవసరం దృష్ట్యా, అంతరిక్ష ఆధారిత పర్యవేక్షణ భారతదేశానికి వ్యూహాత్మక ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ ఉపగ్రహాలు అందించే నిరంతర నిఘా, సరిహద్దుల వెంబడి, సముద్రంలో ఏవైనా శత్రు కార్యకలాపాల పట్ల సాయుధ దళాలు అప్రమత్తంగా ఉండటానికి సహాయపడుతుంది. భౌగోళిక రాజకీయ సవాళ్లు కొనసాగుతున్నందున, ఉపగ్రహం, డ్రోన్ సాంకేతికతలో భారతదేశం పెట్టుబడి పెట్టడం దేశ రక్షణను బలోపేతం చేయడమే కాకుండా, ప్రత్యర్థులకు సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం గురించి స్పష్టమైన సందేశాన్ని కూడా పంపుతుంది

# ఢిల్లీలో పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు

**న్యూఢిల్లీ, మే12 (అక్షరం న్యూస్)**
దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఢిల్లీ లో ఏర్పాటు చేయనున్నారు. పీవీ విగ్రహ ఏర్పాటు ప్రతిపాదనకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ కీలక ఆమోదం తెలిపింది. ఇక కేంద్రం నిర్ణయమే తరువాయిగా మారింది. తెలంగాణ భవన్ లో పీవీ విగ్రహం ఏర్పాటుకు న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదన చేసింది. ఇటీవల జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ ఆమోదం తెలిపింది. ఎన్డీఎంసీ ప్రతిపాదన మేరకు తెలంగాణ భవన్‌లోని విగ్రహ ఏర్పాటు ప్రతిపాదిత స్థలంలో తగు ఏర్పాట్లకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ పలు సూచనలు చేసింది.
ఢిల్లీలో నూతన తెలంగాణ భవన్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రస్తుతం తెలంగాణ భవన్ ఆంధ్ర భవన్‌తో కలిసి ఉన్నందున ఇక్కడ ఏర్పాటు సాధ్యం కాదని తెలంగాణ భవన్ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్ర భవన్‌లో ఉన్న ఏపీ మాజీ ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు విగ్రహానికి సమీపంలో పీవీ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎన్డీఎంసీని పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ కోరింది. ప్రతిపాదనను ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ పరిశీలించడంతో కమిషన్ ఆమోదం తెలిపింది. ఢిల్లీలో పీవీ స్మారకం ఏర్పాటుతో పాటు ఆయనకు ఎన్డీఏ ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించింది.

నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివి..

పీవీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేటప్పుడు ముఖ్యమైన ప్రముఖులు ప్రధాని మోదీ, లేదా ఇతర ప్రముఖులు ఈ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పీవీని కాంగ్రెస్ నేతలు అవమానించారు. పీవీ విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా పెట్టనివ్వలేదు. పీవీ అంత్యక్రియలు కూడా ఢిల్లీలో జరగకుండా హైదరాబాద్‌లో జరిగాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పీవీకి మర్యాద ఇచ్చింది. భారతరత్న ఇచ్చి గౌరవించింది. ఇప్పుడు ఢిల్లీలో పీవీకి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కూడా ఎన్డీయేకే దక్కుతుంది.



# ఘనంగా బేరి రామచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు

## తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్





శేరిలింగంపల్లి మే12 అక్షరం ప్రతినిధి నేతాజీ నగర్ లో బేరి రామచంద్ర యాదవ్ జన్మదిన వేడుకను నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు రాయుడు, బీసీ ఫెడరేషన్, నేతాజీ నగర్ కాలనీ సంక్షేమసంఘం, నేతాజీ నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం విశేషం.

నేతాజీ నగర్ గుల్మోహర్ పార్క్ బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బేరి రామ్ చంద్ర యాదవ్ జన్మదిన వేడుకను ధూమ్ ధామ్ గా జరుపుకోవడం సంతోష దాయకం. పండుగ వాతావరణములో అందరూ హ్యాపీ

హ్యాపీ బర్త్డే రామ్ చందర్ భాయ్ హ్యాపీ బర్త్డే రామచంద్ర అన్న హ్యాపీ బర్త్డే అధ్యక్ష నినాదాలతో కేరింతలతో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ యువజనలు పెద్దలు కాలనీవాసులు అభిమానులు అందరూ కేరింతలు కొడుతూ పెద్ద కేక్ ను కట్ చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ప్రత్యేకంగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో నూరేళ్లు చల్లగా బ్రతికి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ సమాజ సేవ చేయాలనివారు ఆశీర్వదిస్తూ వేడుకలో పాల్గొన్నారు. యువజన సంఘం అధ్యక్షులు సైదులు యాదవ్, కార్యవర్గం ఆధ్వర్యంలో అందరూ పాల్గొని శాలువాలతో బొకేలతో సత్కరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. యువజన సంఘం కార్యవర్గ సభ్యులు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. యూనివర్సిటీ సీనియర్ ఉద్యోగి నరసింహ యాదవ్ శాలువతో సత్కరించారు. నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు శాలువాలతో సత్కరించి బొకే సమర్పించి అభిమానం చాటుకున్నారు. సైదులు చంద్రశేఖర్ యాదవ్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్న వారంతా శాలువాలతో సత్కరించారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తన అభిమానిని శాలువాతో సన్మానం చేసి మాట్లాడడం జరిగింది. భేరి రామచంద్ర యాదవ్ చిన్న స్థాయి నుండి వచ్చి యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగాను యాదవ మహాసభలో ఉపాధ్యక్షుడిగాను బీసీ సంక్షేమసంఘం ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యక్షు లు గాను ప్రస్తుతం బీసీ ఫెడరేషన్ బీసీ ఐక్యవేదిక ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగాను దినదినాభివృద్ధి చెంది సమావేశంలో సమాజంలో గొప్ప విషయం. ముఖ్యంగా యాదవ సమాజానికి కాకుండా బీసీల అందరికీ సేవ చేయడం సమంజసం అని ఆయన భావించడం వర్ణనకు అతీతం నేతాజీ నగర్ కాలనీలో అధ్యక్షునిగా సమస్యల పరిష్కారంలో అంత ఎత్తుకు ఎదిగినందుకు సంతోషం వ్యక్తపరుస్తూ ధన్యవాదాలు తెలియడం జరిగింది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు వందేళ్లు చల్లగా బ్రతికి సమాజంలో మంచి పేరు తెచ్చుకొని త్యాగమూర్తి గా వెలుగు వెలిగాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ జన్మ దిన వేడుకల్లో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు ఆధ్వర్యంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ సీనియర్ ఉద్యోగి సెంట్రల్ యూనివర్సిటీ నరసింహ యాదవ్, కే రాము యాదవ్, వెంకట్ మేస్త్రి, రాజేష్, కిరణ్, కుమార్, కృష్ణ గౌడ్, కిరణ్ ముదిరాజ్, రాజు పద్మశాలి, శివసాగర్, రాజేష్ నాయక్, యువజన విభాగం అధ్యక్షులు డీజే భవన్, బాలరాజ్ సాగర్, భరత్, విజయ్, అశోక్, యువజన సంఘం సభ్యులు అభిమానులు అందరూ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు ఆత్మ సాక్షిగా తెలుపుకోవడం జరిగింది.

# ఎం.పీ రామ సహాయం రఘురాం రెడ్డి కీ మెమరాండం ఇచ్చిన ఐఎన్టీయూసీ నాయకులు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 12/ అక్షరం న్యూస్ – :

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎం.పీ శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం పర్యటనలో భాగంగా వచ్చిన సందర్భంగా సింగరేణి సంస్థలో మరియు కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యలపై ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, మరియు కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు ఐఎన్టియుసి నాయకులు, వారిని కలిసి మెమరాండం ఇవ్వడం జరిగింది, వక్తలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులకు సొంతింటి పథకం అమలు చేయాలని, మరియు పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే టాక్స్ చెల్లించాలని,మరియు వి.కే.–7 ఓపెన్ కాస్ట్ మైన్ త్వరగా ప్రారంభించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ లో గతంలో మాదిరిగా అన్ని రైళ్లు పునరుద్ధరించాలని సింగరేణి సంస్థలో ఉన్న అన్ని ఏరియాలకు సంబంధించిన అంశాలపై పార్లమెంట్లో మాట్లాడి పైన తెలిపిన సమస్య లను పరిష్కరించే విధంగా చూడాలని,వారిని కోరడమైనది, ఎం.పీ, మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కొత్త బొగ్గు బావులు వచ్చే విధంగా పార్లమెంట్లో చర్చిస్తానని హామీ ఇవ్వడం జరిగింది,అలాగే ఉద్యోగులకున్న సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగింది, ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యలను ఎం.పీ, శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డికు వివరించడం జరిగింది, ఈ



కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి






**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం మే 12 (అక్షరం న్యూస్)**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ కార్యాలయలోని కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని ఇన్స్పెక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో మే 12 (అక్షరం న్యూస్)**

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన జయమ్మ ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ముందు తన పేరు వచ్చిందని, తర్వాత తొలగించారని తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నాగులవంచ రెవెన్యూ గ్రామానికి చెందిన జి. రాములు తనకు సర్వే నెంబర్ 279ఆ/1/1 లో ఎకరం 10 గుంటల భూమి ఉందని, నాగులవంచ చొప్పకట్లపాలెం రోడ్డు 4 అడుగుల ఎత్తులో వేస్తున్నారని, దీనివల్ల తన భూమితో పాటు 100 ఎకరాలకు పైగా పంట నష్టం జరుగుతుందని, పంట పొలాలు వర్షపు నీరుకు మునిగిపోకుండా తూములు వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన రామారావు తాను దివ్యాంగ నిరు పేదనని ఎంఏ, బీఈడి పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.



# 4 వ వార్డు సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్లో కారులకి జెర్సీలు, బ్యాట్ ల పంపిణీ



**చొప్పదండి/ కరీంనగర్, మే 12 (అక్షరం న్యూస్)**

చొప్పదండి లో ప్రతి సంవత్సరం నిర్వహించే చొప్పదండి ప్రీమియర్ లీగ్ 4వ సీజన్ సందర్భంగా పట్టణంలోని 4వ వార్డ్ టీమ్ సభ్యులకు టీషర్ట్స్, బ్యాట్స్ స్పాన్సర్ చేయడం జరిగిందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంత్సరాలుగా వేసవి సెలవుల్లో సిపిల్ ప్రారంభించి పట్టణ ప్రజలకు, క్రీడాకారులకు, క్రికెట్ అభిమానులకు మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు.సిపిల్ ప్రారంభమైన మూడు సీజన్లకు గాను రెండు సీజన్లలో కప్ తాము కౌన్సిలర్ గా ఉన్న 4వ వార్డ్ కే రావడం సంతోషంగా ఉందని, ఈ సీజన్ లో కూడా క్రీడాకారులు బాగా రాణించి మరోసారి కప్ సాధించాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో మంచికట్ల మల్లేష్, తాడూరి రామకృష్ణ, కోటగిరి ప్రశాంత్ నిర్వహకులు మరిమడ్ల రాజిరెడ్డి, రొడ్డవెని తిరుపతి, మరిమడ్ల మహిపాల్, పిట్టల సందీప్ మరియు 4వ వార్డ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గం లో అభివృద్ధి పనులకై రూ.3కోట్లు...

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస హైదరాబాద్ సచివాలయంలో సోమవారం రోడ్లు,భవనాలు, మరియు సినిమాటోగ్రఫి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి రామగుండం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఆ పనులకై దాదాపుగా 3కోట్ల రూపాయలు కేటాయించారని రామగుండం ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ,
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలోని రాజీవ్ రహదారిపై సిమ్స్ కాలేజీనీ దాని అనుబంధ గల జిజిహెచ్ ఆసుపత్రినీ కలుపుతూ
ఫుట్ ఓవర్ బ్రిడ్జి మరియు సిమ్స్ కాలేజీ ముందర అందమైన ముఖాద్వారాన్ని నిర్మించుటకై దాదాపుగా రూ.3 కోట్ల రూపాయలు అవసరమవగా, సంబంధిత మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి ఆ పనుల గురించి తెలుపగా, వెంటనే సానుకూలంగా స్పందించి డబ్బులు కేటాయించినందుకు వారికి రామగుండం నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదములు తెలియజేయడం జరిగిందని, అనంతరం రోడ్లు %డ% భవనాలు శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డిని కలిసి పనుల గురించి తెలియజేయడం జరిగిందని అన్నారు...
ఎమ్మెల్యే గారి వెంట ఎస్సి విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ మరియు తదితరులున్నారు.

# రామగుండం నియోజకవర్గం మూడు మండలాలకు బిజెపి అధ్యక్షుల నియామకం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత సంరచన లో భాగంగా రామగుండం నియోజకవర్గంలో 3 మండలాల అధ్యక్షులను పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి సోమవారం ప్రకటించారు. ఎన్ టి పి స మండలం అధ్యక్షులుగా మిట్టపల్లి సతీష్ కుమార్, తిలక్ నగర్ మండల అధ్యక్షులుగా ఐత పవన్ కుమార్ మరియు కాలనీ 8 వ కాలనీ మండల అధ్యక్షులు గా ఆకుల శశి కుమార్ లను నియమించినట్టు జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అధ్యక్షులు రానున్న 3సంవత్సరాలు బాధ్యతలో ఉంటారని అన్నారు.. బూత్ స్థాయి లో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా పనిచేయాలని, బూత్ స్థాయి లో పార్టీ బలోపేతం చేయాలనీ రానున్న రామగుండం కార్పొరేషన్ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగిరేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి, బీజేపీ నాయకులు కోమల మహేష్,గాండ్ల ధర్మపురి, మూకిరి రాజు, తోట కుమారస్వామి, మచ్చ విశ్వాస్,వివిధ మండలాల అధ్యక్షులు అపర్ణ, గుండబోయిన భూమయ్య,కన్నూరి భాస్కర్, మారేపల్లి శ్రీనివాస్,లింగం నాయక్,పొట్ల వెంకటేష్,కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం మే 12 (అక్షరం న్యూస్)**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు:- కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గాజుల రాజాం బస్తీలో నివాసం ఉంటున్న ఆగుల్ల మల్లేశం వీధి వ్యాపారం చేసుకుంటూ తన తన కుటుంబాన్ని పోషిస్తున్నానని, తాను ఒక వికలాంగుడు కావున దివ్యాంగుల కోటాలో తనకు వాహనం మంజూరు చేయాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి డబ్ల్యు ఓ అధికారికి ఎండార్స్ చేశారు.ములకలపల్లి మండలం చాపరాల పల్లి గ్రామం లో నివాసం ఉంటున్న బానోతు కొండమ్మ, బానోతు ప్రతాప్, బానోత్ లచ్చిరాం, బానోతు భరత్ కుమార్ అనువారు వారి తాతగారైన బానోత్ జగ్య తండ్రి పరిత్య పేరుమీద సర్వేనెంబర్ 251 మరియు 258 లో 38ఈ పట్టా భూమి ఇప్పటివరకు కోర్టు వారు ఇచ్చిన ఆర్డర్ మరియు మా ఆధీనంలో ఉండి మేము సాగు చేస్తున్నామని, అట్టి భూమికి వారసులు కాకపోయినా వేరే వారి పేరు మీద పట్టా పాస్ పుస్తకం వచ్చి ఉన్నదని రైతుబంధు కూడా పొందుతున్నారని, కావున మా సమస్యను పరిష్కరించి తమ పేరు మీద పట్టా పాస్ బుక్ ఇప్పిస్తూ రైతుబంధు వర్తింప చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ములకలపల్లి తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.

కొత్తగూడెం క్రాస్ రోడ్ నందు నివాసం ఉంటున్న వాయిలాల రాధిక ఆనందరావు కూతురు 2013 వ సంవత్సరంలో తన పైన యాసిడ్ దాడి వలన అంగవైకల్యం ఏర్పడిందని, జీవనాధారం లేని తనకు సొంత కాళ్ళ మీద నిలబడి కుటుంబాన్ని పోషించుకునేందుకుగాను బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేసి వ్యాపారం చేసుకోవడానికి సహకరించాలని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఓ ఎస్ డి కి ఎండార్స్ చేశారు.

అక్షర చిట్ ఫండ్ భద్రాచలం నందు చిట్స్ మరియు డిపాజిట్లు చేసిన బాధితులు చీట్ ఫండ్ నందు పాట పాడిన వారికి డబ్బులు ఇవ్వకుండా అధిక వడ్డీ ఆశ చూపి వారితో డిపాజిట్ పేరుతో కోట్ల రూపాయలు సేకరించి, ఆ డబ్బులు ఇవ్వకుండా అక్షర చిట్ ఫండ్ కంపెనీలో పెట్టుబడుల రూపం తీసుకొని భూములు కొనుగోలు చేస్తున్నారని, కావున తమకు న్యాయం జరిగేలా చూసి తమ డబ్బులు తమకు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఎస్పీకి ఎండార్స్ చేశారు. దమ్మపేట మండలం అక్కినేని పల్లి గ్రామంలో నివాసముంటున్న తుర్రం వెంకటేష్ తండ్రి రాములు, చారు గుండ్ల ఉష భర్త దుర్గారావు మరియు నరదల నాగేశ్వరరావు తండ్రి వెంకటేష్ వారు అక్కినేపల్లి శివారు సర్వేనెంబర్ 625,626, 627, 712 లో 21.34 కుంటల భూమి ని 1973 వ సంవత్సరం నకు పూర్వం అప్పటి అటవీశాఖ అధికారులు తమ శాఖకు చెందిన భూమిలో కలుపుకున్నట్లు సూచన( 3) ద్వారా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. సదరు భూమిపై మాకు వారసత్వరీత్యా హక్కులు ఉన్నందున అటవీ శాఖ వారు కలుపుకున్న మా భూమికి బదులు ప్రభుత్వ / రెవెన్యూ భూమిని మాకు కేటాయించవలసిందిగా కోరుతూ సంబంధిత అధికారులకు దరఖాస్తు సమర్పించామని, దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసినారని, కానీ మాకు ఇంతవరకు అటవీ శాఖ వారు తీసుకున్న భూమికి బదులు భూమిని కేటాయించలేదని కావున త్వరితగతన పరిష్కరించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ సూపరింటెండెంట్ కు ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అరుగుపై కూర్చొని.. అర్జీలు స్వీకరిస్తూ..

**కటిక నేలపై కూర్చొని.. కష్టాలు తెలుసుకున్న ఎంపీ**
**ఆదివాసీ జనంతో మమేకమైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**పూర్తిగా అటవీ ప్రాంతంలో కొనసాగిన పర్యటన**
**రూ.2.47 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**పేరాయిగూడెం, చెన్నాపురం అటవీ ప్రాంతాల్లో పర్యటించిన తొలి ఎంపీ అంటూ..**
**కృతజ్ఞతలు తెలిపిన ఆదివాసీలు**





**అశ్వరావుపేట మే 12 (అక్షరం న్యూస్)**

పూర్తిగా అటవీ ప్రాంతం.. ఖమ్మం నుంచి 160 కిలోమీటర్ల దూరం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నుంచి 34 కి. మీ. దూరం.. అంతా దట్టమైన ప్రాంతం గుండా.. పెద్ద వాగు, అనంతారం, చిన్న వాగు, కట్లంవాగు..ఇలా వాగులూ.. వంకలూ దాటుకొని ఆదివాసీ గూడేల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రాఘురాం రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మారుమూల ఆదివాసీ పేరాయిగూడెం రూ. 1.40కోట్లు, చెన్నాపురంలో రూ. 1.07 కోట్లు.. మొత్తం రూ.2.47 కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా..పేరాయిగూడెం గ్రామ పంచాయతీ వద్ద అరుగుపై ఎంపీ రఘురాం రెడ్డి కూర్చొని గ్రామసభ నిర్వహించారు. చెన్నాపురం గ్రామంలో గ్రామ సెంటర్ లో సీ సీ రోడ్లను ప్రారంభించి.. అక్కడ నేలపై వేసిన పట్టాపై కింద కూర్చొని ఆదివాసీల యోగక్షేమాలు తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వేలాది కోట్లను వెచ్చిస్తోందని చెప్పారు. వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మంచో పరసోదమ్..అంటూ కృతజ్ఞతలు తెలిపిన ఆదివాసీలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. ఏలూరు జిల్లా సరిహద్దులో గల తమ గ్రామాలకు వచ్చి, నిధులు కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ రామ సహాయం రెడ్డికి ఆయా గ్రామాల ఆదివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతవరకు యే ఎంపీ తమ వద్దకు రాలేదని తెలిపారు. మంచి పరసొదమ్.. సార్ అంటూ ( చాలా ధన్యవాదాలు).. అంటూ ఆదివాసి భాషలో కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు శ్రద్ధ తీసుకోవాలి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం మే 12 (అక్షరం న్యూస్)**

అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకార్ రుణాలు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, గిరిజన భూములకు సౌర విద్యుత్ ద్వారా కనెక్షన్ ఇప్పించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు.

అశ్వరావుపేట మండలం చెందిన ధర్మయ్య తమ పొలంలో బోరువేలు వేయించుకోవడానికి పర్మిషన్ ఇప్పించుట కొరకు, దమ్మపేట మండలం కు చెందిన శ్యామల పోడు భూములకు పట్టాలు ఇప్పించుట కొరకు, అదే మండలానికి చెందిన లక్ష్మణరావు టెట్ డీఎస్సీ కోచింగ్ ఇప్పించుట కొరకు, అన్నపురెడ్డిపల్లి మండలం కు చెందిన వెంకటమ్మ ఎల్ టి ఆర్ భూముల సమస్యలు పరిష్కరించుట కొరకు, దుమ్ముగూడెం మండలం కు చెందిన సోడే వీరయ్య దుమ్ముగూడెం నుండి కొత్తపల్లి గ్రామానికి వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించుట కొరకు, బూర్గంపాడు మండలమునకు చెందిన సత్యనారాయణ డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించుట కొరకు, భద్రాచలానికి చెందిన చరణ్ ల్యాప్టాప్ కొనుగోలు చేసి ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్ లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఆర్.సి.ఓ గురుకులం అరుణకుమారి, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఎస్ఓ భాస్కరన్ , ఏపీ ఓ పవర్ వేణు, డిటి ఆర్ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యానవనాధికారి ఉదయ్, కొండ రెడ్ల అధికారి నరేష్, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, జేడీఎం హరికృష్ణ, హెచ్ఈఓ లింగా నాయక్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సౌమ్య, ఇతర విభాగాల సిబ్బంది జోగారావు, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నర్సుల సేవలు ఎనలేనివి

**అశ్వారావుపేట మే 12 (అక్షరం న్యూస్)**

వైద్యవృత్తిలో నర్సులు అందించే సేవలు మరువలేనివని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. అశ్వారావుపేటలోని ప్రభుత్వ ప్రాతీయ ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవానికి హాజరై కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యుల తర్వాత.. అంతటి సేవలు నర్సులు అందిస్తారని.. వారికి ఎప్పుడూ అండగా ఉంటానని అభయమిచ్చారు. ఇటీవలి యుద్ధం లో వీర మరణం పొందిన అమర సైనికులకు కొవ్వొత్తులు ముట్టించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం





**రిటైనింగ్ వాల్ నిర్మాణం**
**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**సుమారు 676 కోట్లతో వేగంగా జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు**
**మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి పొంగులేటి**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో మే 12 (అక్షరం న్యూస్)**

మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మంత్రి, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు. పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 నీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు.

మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిటైనింగ్ వాల్ కు బయటి వైపు ఇరువైపులా డ్రెయిన్, బీటీ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. అనంతరం మంత్రి జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో మే 12 (అక్షరం న్యూస్)**

సీతారామ ఎత్తిపోతల పథకం, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ప్రణాళికాబద్ధంగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం, మున్నేరు నదీ భూ సేకరణ, ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధిపై జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన మొత్తం భూమి, వీటిలో అసైన్డ్ ప్రభుత్వ పట్టా ఎంత ఉంది, ప్రైవేట్ పట్టా భూమి ఎంత సేకరించాలో స్పష్టమైన సమాచారంతో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ భూమి ఎంత సేకరించాలో వివరాలు అందిస్తే ప్రత్యామ్నాయ భూములలో అటవీ పెంపకం చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో మండలాల వారీగా సేకరించాల్సిన అటవీ భూమి, అసైన్డ్ ప్రభుత్వ భూములు, ప్రైవేట్ పట్టా భూముల వివరాలతో నివేదిక శుక్రవారం నాటికి అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ సేకరణలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల సేకరణ సర్వే నిమిత్తం డిజిపిఐ ఆధునిక సర్వే యంత్రాలతో సర్వేయర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి జూన్ 12 నాటికి వివిధ కేటగిరీల వారీగా భూ సేకరణకు సంబంధించిన తుది నివేదిక తయారు చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి 11 విద్యుత్ స్తంభాలు, నాలుగు టవర్ లు షిఫ్టింగ్ కు సంబంధించిన ప్రతిపాదనలు అందించాలని, దీనికి అవసరమైన చెల్లింపులు విద్యుత్ శాఖకు వారం రోజులలో చేపట్టాలని, సంబంధిత పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అన్నారు. మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మే 25 నాటికి ప్రజలను క్షేత్ర స్థాయిలో తీసుకుని వెళ్లి లేఔట్ చూపించాలని అన్నారు. రాబోయే వర్షా కాలం లోపు నిర్ణీత పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎటువంటి గ్యాప్స్ ఉండటానికి వీలు లేదని, మున్నేరు నది రిటైనింగ్ వాల్ 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో పూర్తి స్థాయిలో పనులు ప్రారంభించాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం, ప్రత్యామ్నాయ లేఔట్ భూ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని దశల వారీగా అవసరమైన నిధుల వివరాలు త్వరగా చెల్లింపులు అయ్యేలా చూస్తామని అన్నారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇర్రిగేషన్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, మే 12 అక్షరం న్యూస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తోలి కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ కు చెందిన రాజమణి చందపల్లి శివారులో గల సర్వే నెంబర్ 645 లో 100 చదరపు గజాల భూమి ప్రభుత్వం తమకు కేటాయించిందని, అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు తమకు 5 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన రాజు సర్వే నెంబర్ 113ఏ/1 లో ఉన్న ఎకరం 3 గుంటల భూమి తన తండ్రి పేరు మీద ఉందని, తెల్ల కాగితాలపై సంతకం తీసుకొని తన తండ్రి భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్‌లకు ఎఎస్ఐ లుగా పదోన్నతి

### పదోన్నతితో విధుల పట్ల బాధ్యతలు కూడా పెరుగుతాయి

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి టౌన్ మే 12 అక్షరం న్యూస్**

పదోన్నతులతో విధుల పట్ల మరింత బాధ్యతలు కూడా పెరుగుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఎఎస్ఐ లుగా పదోన్నతి పొందిన సిబ్బంది నీ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీస్ సేవలు అందించాలని పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెరిగే రీతిలో ప్రజలతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు

**..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి**
**తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల అవగాహన కల్పన**
**ఇక నుంచి మంగళవారం, శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరణ**
**ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా బోర్డులు ఏర్పాటు చేయాలి**
**పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి, మే -12 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, డ్రైయిన్ సమస్యల పై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు. వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలో కూడా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా డ్రైయిన్ లలో ప్లాస్టిక్ బాటిల్స్, చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైయిన్ లలో నీటి ప్రవాహకం ఆటంకం ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పారిశుధ్య వాహనాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరించడం జరుగుతుందని, మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని, ప్రజలు దీనిని గమనించి వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు.ప్రతివారం వార్డ్ అధికారులు వారి పరిధిలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు చేసి అందిస్తున్న ఇండ్లను ఎంపిక చేసుకుని వారికి బహుమతులు అందించి సన్మానించాలని, మున్సిపాలిటీ సహకరిస్తున్న ఇండ్లకు స్వచ్ఛ హౌస్ స్టిక్కరింగ్ అంటించాలని కలెక్టర్ తెలిపారు. ఒక వార్డులో స్వచ్ఛ హౌస్ ఎన్ని ఉన్నాయనే దాని పై వార్డు అధికారుల పని తీరు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని , రెగ్యులర్ గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు. పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు,చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ పై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి

### సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు

**పెద్దపల్లి టౌన్ మే 12 అక్షరం న్యూస్**

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తమ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు స్పష్టం చేశారు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఈ మాధవరావు మాట్లాడుతూ వినియోగదారులకు మరింత చేరువయ్యి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో 2024 జూన్ 17న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని వెల్లడించారు ఇప్పటివరకు ఈ ప్రజావాణి ద్వారా 469 ఫిర్యాదులు అందగా అందులో 451 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.విద్యుత్ బిల్లులు మీటర్ల సమస్యలు విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు,కేటగిరీ మార్పు పేరు మార్పు మరియు ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు ఫిర్యాదు యొక్క ప్రాముఖ్యతను బట్టి వాటిని వెంటనే లేదా కొంత వ్యవధి తీసుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులతో సంబంధాలు మరింత బలపడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు సర్కిల్ పరిధిలోని సర్కిల్ కార్యాలయం డివిజన్ కార్యాలయం ఈఆర్వో సబ్ డివిజన్ కార్యాలయం మరియు సెక్షన్ కార్యాలయాలలో విద్యుత్ ప్రజావాణి కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని మాధవరావు తెలిపారు వినియోగదారులు డివిజన్ ఈఆర్వో సబ్ డివిజన్ మరియు సెక్షన్ కార్యాలయాలలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అలాగే సర్కిల్ కార్యాలయంలో అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ ఫిర్యాదులను అందజేయవచ్చని ఆయన సూచించారు విద్యుత్ ప్రజావాణి మరింత సమర్థవంతంగా పనిచేయడానికి క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తున్నామని వినియోగదారుల ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు ఈకార్యక్రమం వినియోగదారులకు అందుబాటులో ఉంటూ ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఎస్సై రాజ్ కుమార్ సేవలు మరువలేనివి....

**- పలు సేవా కార్యక్రమాల్లో ముందంజ....**
**- అసాంఘిక శక్తులను కట్టడి చేయడంలో మేటి.**
**- గుత్తకోయ గ్రామాల అభివృద్ధిలో పోలీస్ పాత్ర మరువలేనిది.**
**- క్రికెట్ అంటే మక్కువ.... పేకాట అంటే పరిగెత్తిస్తాడు ....**

**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, మే12(అక్షరం న్యూస్):**

పోలీస్ అంటే వామ్మో, భయం అనే ధోరణికి సమర గీతం పలికి ఫ్రెండ్లీ పోలీస్, పోలీస్ అంటే అభయం, ఉన్నత శాఖ అధికారుల ఆదేశాలు సూచనల మేరకు ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందిన తక్షణమే స్పందిస్తూ శభాష్ పోలీస్ అనే విధంగా ఈ బయ్యారం పోలీసు ముందుకు సాగుతున్నారు. అదేవిధంగా అనేక గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, గుత్తి కోయ గ్రామాల్లో ప్రజానీకానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు, గంజాయి మహమ్మారిని కోడిపందాలు, పేకాటను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ అనేక మందిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. గత కొంతకాలంగా పరిష్కారం గాని సమస్యలకు పరిష్కారం చూపారు. స్టేషన్ వచ్చే ఫిర్యాదు దారుల పట్ల సున్నితంగా వ్యవహరిస్తూ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఈ బయ్యారం ఖాకీలు ప్రజల మన్నలు పొందుతున్నారు.

- క్రికెట్ అంటే ఆటగాడిలా.... పేకాట అంటే చేజ్ మాస్టర్ల పరిగెత్తించాల్సిందే...

ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ రూటే సపరేటు మండలంలో క్రికెట్ క్రీడాలు ఇక్కడ నిర్వహించిన అతిథిగా వెళ్లి యువకులతో కలిసి ఆటగాడిలా మారిపోతాడు. యువత చెడు మార్గాన్ని వదిలి మంచి మార్గంలో నడవాలని అందరికీ ఆదర్శంగా నిలవాలని అనేక సూచనలు చేస్తుంటారు. అసంఘిక కార్యక్రమాలకు పాల్పడేటటువంటి యువకులు గ్రామాల్లో ఎటువంటి అల్లరులు సృష్టించిన సహించేది లేదంటూ అనేకమంది గంజాయి బాధితులకు విముక్తి కలిగించి , గంజాయి సరఫరా చేసే నిందితులను కటకటాలు పాలు చేసిన ఘనత బయ్యారం పోలీసులదే . ఇక కోడిపందాలు, పేకాట, చిత్తు బొత్తు ఆడుతున్నారంటే సమాచారం అందిన వెంటనే ఎంత దూరమైనా వెళ్లి చేదించి జూదపరులను వెంటాడి కటకటాలకు పంపించిన రాజ్ కుమార్ జూదపరుల వెన్నులో వణుకు పుట్టించే చేజ్ మాస్టర్ల మారారు.అసాంఘిక కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నివారణ చేస్తూ ఇటువంటి పోలీస్ సమాజానికి అవసరం అనే విధంగా ముందుకు సాగుతున్నారు.-పలు గ్రామాల అభివృద్ధిలో పోలీసు సేవలు బేస్... మండల పరిధిలోని పలు గ్రామాల్లో పోలీసులు చేసిన సేవా కార్యక్రమాలు ఎన్నటికీ మరువలేనివని పలువురు కొనియాడుతున్నారు. అదేవిధంగా వలస గుత్తి కోయ గ్రామాల్లో గత కొంతకాలంగా ఉన్నత శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈ బయ్యారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆ గ్రామాల అభివృద్ధి కోసం పోలీసులు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గ్రామాల్లోని రోడ్డు మరమ్మత్తులు, సోలార్ ప్లాంట్ సౌకర్యం, మంచినీటి సమస్య, గ్రామాల్లోని పలు కుటుంబాలకు నిత్యవసర సరుకులు, అందజేయడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



# లింకు రోడ్లను త్వరగా పూర్తి చేయాలి పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి మే 12 అక్షరం ప్రతినిధి**
జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో చీఫ్ సిటీ ప్లానార్( సీసీపీ) శ్రీనివాస్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు లింక్ రోడ్డుల అభివృద్ధి పై చర్చించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్లకు, రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని,స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి పిఎసి చైర్మన్ గాంధీ తీసుకురావడం జరిగినది.పనుల వివరాలు:-శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని, జేఎన్టీయూ నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం, అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు, హెచ్ఎంటి స్వర్ణపురి నుండి జేఎన్టీయూ ఎనక్లేవ్ వరకు లింక్ రోడ్డు, నల్లగండ్ల నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు, మియాపూర్ ప్రధాన రహదారి నుండి కల్వరి టెంపుల్ మీదుగా విజ్ఞాన్ స్కూల్ వరకు కలిపే ఫ్లై ఓవర్ లింక్ రోడ్డు, ముంబాయి జాతీయ రహదారి మై హెూమ్ జ్యూవెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్ లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలని తెలియచేసారు. పైన పేర్కొన్న లింక్ రోడ్లు, రోడ్డు విస్తరణ పనుల పురోగతి పై, అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. దీనికి సీసీపీ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించడం జరిగినది అని, వెంటనే పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.

సకాలంలో రోడ్లు, లింక్ రోడ్లు,అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చూస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని సీసీపీ శ్రీనివాస్ తెలియచేసారు.





## లక్ష్మితండాలో అనర్హులకు ఇళ్లు మండల అధికారులకు ఫిర్యాదు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 12 :**
మండలంలోని లక్ష్మితండాలో అనర్హులకు ఇళ్లు కెటాయించారని, సమగ్ర విచారణ చేపట్టి అర్హులకు మంజూరి చేయాలని పలువురు గ్రామస్థులు సోమవారం తహసీల్దార్ ఎండీ మోహ్సిన్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి చెందిన ఇందిరమ్మ కమిటి సభ్యులు ఆర్థికంగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఇండ్లుల పేర్లు ఎంపిక చేసుకున్నారని వినతి పత్రంలో కోరారు. గ్రామానికి 14 మంజూరి కాగా మాజీ ప్రజాప్రతినిదులు నిరుపేదలను విస్మరించి వారి కుటుంబ సభ్యుల పేర్లతో జాబితా రూపొందించి అధికారులను తప్పుదోవ పట్టించారన్నారు. ఇళ్లు వస్తాయని ఆశించిన దివ్యాంగులు, ఒంటరి మహిళలకు, నిరుపేదలకు తీరని అన్యాయం చేశారన్నారు. గ్రామసభద్వారా అర్హులను ఎంపిక చేసి పేదలకు న్యాయం చేయాలనివిజ్ఞప్తి చేశారు. తమ వినతికి అధికారులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మోహన్, మహేందర్, దెవేందర్, మహేశ్వర్, సంగీత సుజాత, తిరుపతి, సంపత్, బాలు, ముగేందర్, తదితరులు ఉన్నారు.

## హాఫీజ్ పేట్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ లో నర్సుల దినోత్సవం

**- రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్**



**శేరిలింగంపల్లి మే12 అక్షరం ప్రతినిధి**
హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ మైనార్టీ మోర్చా నాయకులు ఎండీ.సలీం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని డాక్టర్లకు, నర్సులకు సత్కరించారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తిని అంకిత భావంతో, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణలో సేవలందిస్తున్న నర్సులందరికీ శతకోటి కృతజ్ఞత వందనాలు తెలియజేసి వారికి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే హాస్పిటల్ ను సందర్శించి పలు సమస్యలను గుర్తించి త్రాగునీటి శానిటేషన్ సమస్యలను పరిష్కరించారు.అలాగే మిగితా సమస్యలను కూడా పరిష్కరిస్తానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, బీజేపీ జిల్లా నాయకులు బాబు రెడ్డి, పవన్, దేవేందర్ దాస్, రాజ్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఎన్టిపిసి టౌన్ ప్ లోని ధన్వంతరి హాస్పిటల్ లో సోమవారం ఎన్టిపి యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, ముఖ్య అతిథిగా హాజరయ్యారు, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో ముందుగా దీపం వెలిగించి, ఆధునిక నర్సింగ్ మార్గదర్శకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్‌కు నివాళులర్పించారు.ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ: నర్సులు ఏ ఆసుపత్రికైనా వెన్నెముక. వైద్యులు రోజుకు ఒకటి లేదా రెండుసార్లు వస్తారు కానీ నర్సులు రోగి చేరినప్పటి నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు శ్రద్ధ తీసుకుంటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సమంతద నర్సులను శాలువ జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్.లు ఏజీఎం విజయ్ కుమార్ సిగ్దర్. ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్లు నర్సులు పాల్గొన్నారు.



## గుడుంబా సావరాలపై ఉక్కు పాదం గుడుంబా సారాలపై దాడి 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ఓదెల/ పెద్దపల్లి మీ12 (అక్షరం న్యూస్) పల్లి**



గుడుంబా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు పోత్కాపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు
500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం 10 లీటర్ల గుడుంబా పట్టివేత, ఒకరిపై కేసు నమోదు
ఓదెల మండల లోని కొలనూరు గ్రామం లో గుడుంబా స్థావరంపై రైడ్ చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం మరియు పది లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన గండికోట కనకయ్య కొలనూరు గ్రామం అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇట్టి రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, ఏఎస్ఐ రత్నాకర్ కానిస్టేబుల్ రాజు రాజేందర్ అశోక్ లు పాల్గొన్నారు.

## మనసు దోసె శారు..

**సార్ సాదా.. సీదాగా రోడ్డు వెంట బండి వద్ద టిఫిన్ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరంన్యూస్)**
అశ్వారావుపేట: హంగు ఆర్భాటానికి దూరంగా ఉంటూ.. ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమయ్యే ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. సోమవారం ఉదయం రోడ్డు వెంట టిఫిన్ బండి వద్ద దోస తిన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు.. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి వెళుతూ..పోలీస్ స్టేషన్ రింగ్ సెంటర్ లో ఆగారు. రోడ్డు వెంట ఉన్న టిఫిన్ బండి వద్దకు ఓ సామాన్యుడి మాదిరి గా వెళ్లి హాఫ్ దోస, సింగల్ ఇడ్లీ తినగా.. సార్ భలే సింపుల్ అంటూ స్థానికులు ఒకి%శీ%త ఆశ్చర్యంగా చూశారు. అక్కడున్న.. స్థానిక ఆదివాసీ యువతను ఆప్యాయంగా పలకరించగా..వారంతా ఎంపీ తో సెల్ఫీలు తీసుకుని ఆనందించారు.

## గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు

**- అన్నపూర్ణ కాలనీలో బాలల సమతా గ్రంథాలయం ప్రారంభం**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 12: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
, గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు అని మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, ప్రజాస్వామిక ఉద్యమకారులు పోరెడ్డి వెంకటరెడ్డి, దుర్గం మల్లయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దుర్గం సూరయ్య, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న , ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరు మధు, నేతకాని మహార్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామి అన్నారు. ఈ మేరకు సోమవారం రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు నిర్వహించిన భగవాన్ బుద్ధ జయంతి , సమతా గ్రంథాలయ ప్రారంభోత్సవం వేడుకల్లో వారు పాల్గొన్నారు. భగవాన్ గౌతమ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలు వేసి బౌద్ధ ఉపాసకులతో కలిసి బుద్ధ వందనం చేశారు. అనంతరం దుర్గం నగేష్ దంపతులు వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన సమత బాలల గ్రంథాలయంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు భగవాన్ గౌతమ బుద్ధుని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల ఆశయాలకు అనుగుణంగా పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా తమ యొక్క జ్ఞానాన్ని తమ యొక్క సమయాన్ని తమ యొక్క సంపదను అణగరిన సమాజం కోసం కేటాయిస్తూ అందరూ జ్ఞానవంతులు కావాలని వారి ఇల్లునే లైబ్రరీగా మార్చి సమతా బాలల గ్రంథాలయాన్ని ప్రారంభించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవాలన్నారు. గ్రంథాలయంలో దినపత్రికలతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు లభిస్తాయని, వాటిని ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు . అనంతరం సమతా ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు వడ్డించి, ఆరగించారు. సామాజిక సేవా కార్యకర్త, రిటైర్డ్ పోలీసు దేవి లక్ష్మీనరసయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ నాయకులు దుర్గం ప్రేమ్ కుమార్, రత్నం బాబురావు, సమతా సైనిక దళ్ నాయకులు దూట రాజు, కుమ్మరి యువరాజ్ , చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, సానపురి శ్రీనివాస్, ఆత్రం హరీష్, దాసరి వంశీ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు పెగడపల్లి నారాయణ, బూడిద మహేందర్, మేర జేఏసీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గూడూరు లవన్ కుమార్, ఐఎఫ్టియు నాయకులు జనగామ రాజన్న, సంతోష్, రామటంకి మల్లేష్ , నేతకాని సంఘం నాయకులు దుర్గం వెంకట నరసయ్య, రామటంకి రమేష్, చందనగిరి శంకర్, జి సతీష్, కుమార్ గౌడ సంఘం నాయకులు పరకాల మురళి, మాల సంఘం నాయకులు మేకల పోశం, ఈసారపు కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరుగు అవినాష్ మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత,
అన్నపూర్ణ కాలనీ మహిళలు ఇదినూరి మల్లమ్మ ,ఈదునూరి ప్రమీల, గట్టుపల్లి నిరుపమ, బురిడీ మల్లమ్మ, ప్రియా, శిరీష , విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు..

ఒకరు స్క్రిప్ట్ రాస్తారు.. మరొకరు డెలివరీ చేస్తారు.
ధనిక రాష్ట్రం అంటూ షో చేసి ఆగం చేశారు.
ఉన్న విషయాన్నే సీఎం రేవంత్ రెడ్డి ప్రజలముందుంచారు..
ప్రతిపక్షాల విమర్శలకు ఒక హద్దు ఉండాలి..
మున్నేరు బాధితులందరికీ రివర్ ఫ్రంట్ కాలనీలో చోటు..
మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి..
సోమవారం ఉదయం అధికారులతో కలిసి పనుల పరిశీలన..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరంన్యూస్)





ఖమ్మం : బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలని, ఒకరు స్క్రిప్ట్ రాసిస్తే మరొకరు డెలివరీ చేస్తారని, ఢిల్లీ స్థాయిలోనే మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధనిక రాష్ట్రం అంటూ గత పాలకులు షో చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే లోగుట్టు మొత్తం బయట పడిందన్నారు. తినడానికి తిండి లేకున్నా మీసాలకు సంపెంగ నూనె రాసి ప్రజలను మభ్య పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**యథార్థ పరిస్థితినే సీఎం చెప్పారు..**

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల చిట్టా చూసి బా %ఖ%బాదేసిందని, దాదాపు 8 లక్షల 19 కోట్ల అప్పు ఉందని వెల్లడించారు. ఆ విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారని, ఈ రోజు ఉన్న పరిస్థితిని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు తెలియాలనే చెప్పారని అన్నారు. ఇంటి పెద్దగా కుటుంబాన్ని సక్రమంగా నడిపించే ప్రయత్నం చేస్తున్నామని, క్యాన్సర్ సోకితే ఒప్పుకోవాలని బయటకు తెలియకపోతే రోగం ముదురుతుందని పేర్కొన్నారు. ఇదే నిజాన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా ఒప్పుకోవాలని సూచించారు.

**విమర్శలకు హద్దుండాలి..**

పొద్దున లేస్తే అధికార కాంగ్రెస్ పార్టీ మీద ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. సీతారామ ప్రాజెక్టు పనులు తాము పూర్తిచేస్తే కాంగ్రెస్ పార్టీ నీళ్లు చల్లుకుంటుందన్న బీఆర్ఎస్ నేతల మాటలకు పొంగులేటి గట్టి కౌంటర్ ఇచ్చారు. 90 శాతం పనులు పూర్తిచేస్తే ఇంకా 40 శాతం పనులు ఎలా మిగిలి ఉంటాయని ప్రశ్నించారు. కనీసం డ్రైరన్ కూడా చేయని బీఆర్ఎస్ నాయకులు మోటార్లు బిగించారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మేం తప్ప ఎవరూ ఏమి చేయలేదనే బావనలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని, చివరకు గాలిని కూడా మేమే కనుగొన్నామని అంటారేమోనని ఎద్దేవా చేశారు. గాలిని, నీటిని, ప్రజలు తినే ఆహారాన్ని మేమే కనుగొన్నామని అంటే ఎలా అని ప్రశ్నించారు. విమర్శలు చేయాలి తప్పు కాదు..కానీ చేసే విమర్శ సోయీపసోంపుతో ఉండాలన్నారు.



**కుట్రలు జరుగుతున్నాయి..**

కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రెడిట్ రావద్దని విపక్షాలు కుట్రలకు పాల్పడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెరవెనుక ఉండి కొందరు రైతులను ఉసిగొలుపుతున్నారని ప్రతిపక్ష నాయకులపై ధ్వజమెత్తారు. ఎవరెవరు కుట్రలకు పాల్పడుతున్నారో అన్ని విషయాలు అధికారుల వద్ద పూర్తి సమాచారంతో ఉందన్నారు. ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారని, ఇకనైన సక్రమంగా మసలుకోవాలని హితవు పలికారు.

**రివర్ ఫ్రంట్ కాలనీతో భరోసా..**

గతేడాది అకాల వర్షాలకు మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో నివాసముండే వేలాది కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని, సీఎం రేవంత్ రెడ్డి సహా అనేక మంది మంత్రులు మున్నేరు బాధితులను పరామర్శించి, ఆదుకుని రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగం చేశామన్నారు. తక్కువ ధరకు వస్తుందని ఇక్కడ భూములు కొనుగోలు చేసి ఇండ్లు కట్టుకున్న పేదలకు రిటైనింగ్ వాల్ తో భరోసా ఉంటుందన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరుగకుండా రివర్ ఫ్రంట్ కాలనీలో చోటు కల్పిస్తామని చెప్పారు. 450 నుంచి 500 ఎకరాల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది రిటైనింగ్ వాల్ నిర్వాసితులకు అందులో స్థానం కల్పిస్తామని చెప్పారు.గత ప్రభుత్వం ఆర్భాటంగా జీవో ఇచ్చి వదిలేస్తే రిటైనింగ్ వాల్ ప్రియారిటీని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెండు వైపులా 17 కిలోమీటర్ల మేర భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. రిటైనింగ్ వాల్ కు రెండు వైపులా డ్రైనేజీ నిర్మాణం కూడా చేపడుతామని వెల్లడించారు. మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో భూములున్న ఆసాములు ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదల పక్షాన ఉంటుందన్నారు.

---

# స్లిమ్‌గా.. స్టైలిష్‌గా..



ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా!

ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.

# తక్కువ ఖర్చుతోనే లక్షద్వీప్ టూర్ ప్యాకేజీలు.. మిస్ చేసుకోకండి మరి..!



1. లక్షద్వీప్ సముద్రం..లక్షద్వీప్ సముద్రం అనేది ఐదు రోజుల సముద్ర యాత్ర. %వీ.ఎ% కవరత్తి ఓడలో కవరత్తి, కల్పేని, మినీకాయ్ దీవులను సందర్శించవచ్చు. ఈ ప్యాకేజీ కింద ఐదు రోజుల దీవుల పర్యటన పగటిపూట ఉంటుంది. మధ్యాహ్నం లంచ్ అందిస్తారు. రాత్రి వేళల్లో ఓడలోనే బస చేస్తారు. %వీ.ఎ% కవరత్తిలో 150 డైమండ్ క్లాస్ వసతి ఉంది. పగటిపూట యాత్ర సందర్భంగా ఈత, స్నార్కెలింగ్ ఇతర వాటర్ స్పోర్ట్స్‌ను సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. ఏడాది నుంచి 10 ఏళ్ల వయసు వరకుగల పర్యాటకులను చిన్న పిల్లలుగా పరిగణిస్తారు.

చార్జీలు (డైమండ్ క్లాస్)..పెద్దలకు రూ.37500 ం 5 శాతం జీఎస్టీ
పిల్లలకు రూ.3000 ం 5 శాతం జీఎస్టీ
చార్జీలు (గోల్డ్ క్లాస్)
పెద్దలకు రూ.28500 ం 5 శాతం జీఎస్టీ
పిల్లలక రూ.22500 ం 5 శాతం జీఎస్టీ
నోట్: డిసెంబర్ నెలలో 10 శాతం పెంపు వర్తిస్తుంది.

2. స్వేయింగ్ పామ్ ప్యాకే..ఈ స్వేయింగ్ పామ్ ప్యాకేజీ అనేది మినికాయ్ దీవికి ఆరు నుంచి ఏడు రోజుల టూర్. పర్యాటకుల కోసం ప్రత్యేకమైన %ూా/ఎ% కాటేజీలతోపాటు బీచ్‌ల ముందు నిర్మించిన ఇతర వ్యక్తిగత కాటేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. %వీ.ఎ% అరేబియన్ సముద్రం, %వీ.ఎ% లక్షద్వీప్ సముద్రం, %వీ.ఎ%. మినికాయ్, %వీ.ఎ%. అమిందివి, కవరత్తి ఓడలలో ప్రయాణం సాగుతుంది.

3. మెరైన్ వెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్.. మెరైన్ వెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ 4 నుంచి 7 రోజుల ప్యాకేజీ. కద్మత్ వరకు ఈ టూర్ ఉంటుంది. సముద్ర జీవుల ఔన్నత్యాన్ని, అందాలను ఆస్వాదించడానికి ఈ ప్యాకేజీ బాగుంటుంది. ఈ ప్యాకేజీలో ప్రతి పర్యాటకుడు దీవిపై 2 నుంచి 5 రోజులు సరదాగా గడపవచ్చు. వాటర్ స్పోర్ట్స్‌లో భాగంగా స్విమ్మింగ్, స్నార్కెలింగ్, కయాకింగ్ లాంటి ఆటలను ఎంజాయ్ చేయవచ్చు. కద్మత్‌లో పూర్తిస్థాయి వాటర్ స్పోర్ట్స్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. సాహసం చేయగలిగిన వారు స్కూబా డైవింగ్, విండ్ సర్ఫింగ్, పారా సెయిలింగ్ లాంటి ఆటల్లో మునిగితేలవచ్చు.

చార్జీలు.సూపర్ డీలక్స్ ఏసీ రూమ్‌కు ఇద్దరికైతే రూ.11 వేలు, ఒక్కరికైతే రూ.8 వేలు. అదనంగా ప్రతి మనిషికి రూ.5 వేలు. డీలక్స్ ఏసీ రూమ్‌కు ఇద్దరికి రూ.9 వేలు, ఒక్కరికి రూ.6 వేలు, అదనంగా ప్రతి మనిషికి రూ.4 వేలు. ఏసీ స్టాండర్డ్ రూమ్‌కు ఇద్దరికి రూ.7 వేలు, ఒక్కరికి రూ.5 వేలు, అదనంగా ప్రతి మనిషికి రూ.3500. నాన్ ఏసీ రూమ్‌కు ఇద్దరికి రూ.5 వేలు, ఒక్కరికి రూ.3 వేలు, అదనంగా ప్రతి మనిషికి రూ.2500. డిసెంబర్‌లో 10 శాతం పెంపు వర్తిస్తుంది.

4. తారాతాషి ప్యాకే..తారాతాషి ప్యాకేజీ కవరత్తి దీవి సందర్శనకు సంబంధించినది. కవరత్తి లక్షద్వీప్ పరిపాలనా రాజధాని. ప్యాకేజీలో భాగంగా దీవిలో నాలుగు నుంచి ఐదు రోజుల బస ఉంటుంది. అద్దపు అడుగు కలిగిన బోటులో స్విమ్మింగ్, స్నార్కెలింగ్, స్కూబా డైవింగ్ చేయవచ్చు. ప్యాకేజీలో భాగంగా ఇతర వాటర్ స్పోర్ట్స్‌ను కూడా ఆఫర్ చేస్తున్నారు. ఈ టూర్‌తో మీ హాలీడేస్ ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఈ ద్వీపంలో బీచ్ ముందుగల పర్యాటకుల గుడిసెల్లో బస ఉంటుంది.

చార్జీలు..సూట్ రూమ్‌కు ఇద్దరైనా ఒక్కరైనా కనీసం రూ.11 వేలు, అదనంగా ప్రతి వ్యక్తికి రూ.4 వేలు.

5. తిన్నకరలో టెంట్‌లు
ఈ ప్యాకేజీ మీరు మీ సొంత దీవుల్లో ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. తిన్నకర దీవి బంగారం దీవికి ఎదురుగా ఉంటుంది. విస్తారమైన సరస్సు తీరంతోపాటు పగడపు ఒడ్డును కలిగి ఉండటం ఈ దీవి ప్రత్యేకత. ఈ తిన్నకర అనేది అగట్టి నుంచి ఈశాన్యంగా 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక చిన్న కన్నీటి చుక్క ఆకారపు దీవి. ఈ దీవిలోని పనోరమా ఆవరణ, అద్భుతమైన సరస్సులు, సిల్వాన్ సముద్ర తీరాలు, ఎండలో తడిసిన ఇసుక, అద్భుతమైన సముద్ర వృక్షజాలం, జంతుజాలం మిమ్ములను మంత్రముగ్ధులను చేస్తుంది. కయాక్స్, గ్లాస్ బాటమ్డ్ బోట్స్ లాంటి వాటర్ స్పోర్ట్స్ క్రాఫ్ట్‌లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. మీరు బీచ్ వాలీబాల్ ఆడవచ్చు, సన్ బాత్ చేయవచ్చు.

చార్జీలు..గుడారాలకు అద్దె ఇద్దరికి రూ.10 వేలు, ఒక్కరికి రూ.8 వేలు, అదనంగా ప్రతి వ్యక్తికి రూ.4 వేలు.

6. బంగారం దీవిలో కాటేజీల.. బంగారం దీవి 120 ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ దీవిలో జనావాసాలు లేవు. ఈ దీని పగడపు దిబ్బలచే ఆవరింపబడిన సరస్సుతో చుట్టుముట్టబడి ఉంటుంది. ఇది ప్రపంచంలోని ఉత్తమ విహార ప్రదేశంగా గుర్తింపు పొందింది. బంగారం దీవి నిండా ఉన్న కొబ్బరి తోటల్లో అందమైన చేపలు, పందికొక్కులు, చిలుకలు, పఫర్ ఫిష్‌లు, సన్యాసి పీతలు, సముద్ర పక్షులు కనువిందు చేస్తాయి. స్కూబా డైవింగ్, బీచ్ గేమ్స్, స్విమ్మింగ్, స్నార్కెలింగ్, డీప్ సీ ఫిషింగ్ వంటి అనేక సాహసాలు చేసే సౌకర్యం ఉంది. రిసార్ట్‌లో 60 పడకల బీచ్ కాటేజీలు (నాన్ ఏసీ), అనేక వంటకాలను అందించే బహుళ-వంటకాల రెస్టారెంట్ ఉన్నాయి. విమానాశ్రయం ఉన్న అగట్టి నుంచి బంగారం దీవికి చేరుకోవచ్చు.

చార్జీలు..కాటేజీల చార్జీ ఒక్కరైనా ఇద్దరైనా కనీసం రూ.18 వేలు, అదనంగా ప్రతి వ్యక్తికి రూ.8500.

7. స్కూబా డైవ్ ప్యాకే..ఈ ప్యాకేజీలో భాగంగా అన్ని డైవింగ్ పరికరాలను అందిస్తారు. స్విమ్మింగ్ స్కిల్స్, డైవింగ్‌కు అభ్యర్థి ఫిట్‌గా ఉన్నట్లు తెలిపే డాక్టర్ సర్టిఫికెట్ తప్పనిసరి. డైవింగ్ కోర్సులో పాల్గొనడానికి కనీస వయస్సు 14 సంవత్సరాలు ఉండాలి.

## టీవీ ప్రసారాల్లో సైరన్‌లు వాడొద్దు.. మీడియా సంస్థలకు కేంద్రం ఆదేశాలు



భారత్–పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ భారత ప్రభుత్వం మీడియా సంస్థలకు ఒక ముఖ్యమైన సూచన చేసింది. టీవీ ప్రసారాల్లో ఎయిర్ రైడ్ (వైమానిక దాడి) సైరన్ల శబ్దాలను ఉపయోగించవద్దని కోరింది. పౌరులను అప్రమత్తం చేసేందుకు వినియోగించే సైరన్‌లను (%ూఱతీ =ఖఱ≤ూఱతీవఅం%) వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించవద్దని.. సైరన్‌లను ఉపయోగించి ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు తలెత్తకుండా చూడాలని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ మరియు హోమ్ గార్డ్స్ ఈ మేరకు ఒక సలహా జారీ చేసింది. 1968 నాటి సివిల్ డిఫెన్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం, ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు మినహా ఇతర వార్తా ప్రసారాలలో ఈ సైరన్ శబ్దాలను వాడవద్దని అన్ని మీడియా ఛానళ్లకు ఆదేశాలు జారీ చేసింది.సాధారణంగా వార్తా కార్యక్రమాల్లో ఇలాంటి సైరన్ శబ్దాలను ఉపయోగిస్తే, ప్రజలు వాటిని అలవాటుగా తీసుకునే ప్రమాదం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా నిజమైన వైమానిక దాడి జరిగినప్పుడు కూడా అది సాధారణ విషయమని భావించి అప్రమత్తంగా ఉండకపోవచ్చని హెచ్చరించింది.ప్రస్తుతం భారత్–పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ సూచనలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కొన్ని వార్తా ఛానళ్లు ఉద్రిక్తతను మరింతగా చూపించేందుకు తమ ప్రసారాల్లో ఇలాంటి భయానకమైన శబ్దాలను వాడుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో, ప్రజల భద్రత దృష్ట్యా మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కేవలం అవగాహన కార్యక్రమాల కోసమే సైరన్ శబ్దాలను ఉపయోగించాలని ప్రభుత్వం కోరింది. తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలని కూడా సూచించింది.

## అప్పుడు మేకపోతు గాంభీర్యం.. ఇప్పుడు భయం భయం.. ఉద్రిక్తతలపై మాటమార్చిన పాకిస్థాన్



భారత సైన్యం తమపై దాడిచేస్తే ఎదురుదాడికి దిగుతామని ఇటీవల మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన పాకిస్థాన్ ఇప్పుడు మాట మార్చింది. పాకిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్‌శనివారం మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇరుదేశాల మధ్య దాడులవల్ల పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి కుదేలవుతుందని, ప్రజల పరిస్థితులు అధ్వాన్నంగా మారే ప్రమాదం ఉందని ఇషాక్ దార్ అన్నారు. ఈ యుద్ధ వాతావరణాన్ని రూపుమాపడం కోసం న్యూఢిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని దార్ అన్నట్లు అక్కడి అధికారిక వర్గాలు తెలిపాయి.భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితులు చేయిదాటకముందే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరుదేశాలకు సూచించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రి తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.గురువారం రాత్రి నుంచి పాకిస్థాన్ భారత సరిహద్దు ప్రాంతాల్లో దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాలపైకి వరసగా డ్రోన్లు ప్రయోగించింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని డ్రోన్లను ప్రయోగిస్తూ.. విఫలయత్నిం చేస్తుండగా, దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది.

## ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో.. ఇండోర్ స్టేడియానికి బాంబు బెదిరింపు



భోపాల్: సరిహద్దుల్లో పాకిస్థాన్ దాడులను 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ తిప్పికొడుతున్నది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని క్రికెట్ స్టేడియానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియాన్ని పేల్చివేస్తామంటూ మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (ఎంపీసీఏ) కార్యదర్శికి ఈమెయిల్ అందింది. దీంతో ఆ సంస్థ వెంటనే అప్రమత్తమైంది. పోలీసులకు సమాచారం ఇచ్చింది.కాగా, పోలీసులు వెంటనే స్పందించారు. పోలీస్ బృందాలు, బాంబు స్క్వాడ్‌లు హోల్కర్ స్టేడియానికి చేరుకున్నారు. స్టేడియం ప్రాంగణాన్ని ఐదు గంటలపాటు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువు లభించలేదని పోలీస్ అధికారి తెలిపారు. దీంతో బెదిరింపు ఈమెయిల్‌గా భావిస్తున్నట్లు చెప్పారు. సైబర్ స్క్వాడ్‌తో కలిసి నకిలీ ఈ మెయిల్ మూలాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఉద్రిక్తతలు తొలిగేందుకు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం : చైనా



భారత్ – పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలకు ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చైనా పేర్కొంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో బీజింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా ఇరుదేశాలు సంయమనం పాటించాలని చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో సూచించింది.'భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను మేం నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని, ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని చైనా తన ప్రకటనలో పేర్కొంది. ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్లోని, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసింది. దాంతో భారత్– పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి..

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో డ్రోన్లపై నిషేధం




హైదరాబాద్: (అక్షరంన్యూస్)
శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్టు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్టు సీపీ వెల్లడించారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వేళ హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్టు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్టు సీపీ వెల్లడించారు డ్రోన్ల వినియోగంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై కూడా నిషేధం విధించినట్టు హైదరాబాద్ సీపీ మహంతి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించారు. ఆకస్మిక శబ్దాలు, భారీ ధ్వనులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని సూచించారు. ఈ నిబంధనలను ప్రజలందరూ అర్థం చేసుకుని పాటించాలని, ఒకవేళ ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

# ఉచితాలు ఆర్థిక వ్యవస్థకు భారం

### ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చింది -వనరులు, నిధుల్లేకుండా పార్టీల హామీలు కానీ, రాజ్యాంగం ప్రకారం సమీక్షించలేం -రిటైర్మెంట్ బెనిఫిట్లు అందలేదన్న ఓ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యలు -10 రోజుల్లో సర్కార్ చెల్లించాలని ఆదేశం




హైదరాబాద్: (అక్షరంన్యూస్)
ప్రభుత్వాల ఉచిత పథకాలపై రాష్ట్ర హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఎలాంటి నిధులు, ఆదాయ వనరుల్లేకుండానే ఆర్థికంగా భరించలేని ఉచిత పథకాలను రాజకీయ పార్టీలు ప్రకటించడంతో దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోందని జస్టిస్ నగేశ్ భీమపాక సారథ్యంలోని ఏకసభ్య బెంచ్ పేర్కొంది. ఉచిత పథకాల అమలుతో దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారం గురించి ప్రజలు, సభ్య సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపింది. 40 ఏళ్ల సర్వీసు పూర్తి కావడంతో అసిస్టెంట్ ఇంజినీర్‌గా రిటైరైన ఏ.నరేందర్‌రెడ్డి తనకు రిటైర్‌మెంట్ బెనిఫిట్లు చెల్లించడం లేదని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చింది. పిటిషనర్‌తోపాటు రిటైరైన ఉద్యోగుల తరపు న్యాయవాదులు వాదిస్తూ.. ఉచిత పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని ఆరోపించారు. పరిపాలన పేరుతో ఉచిత విద్యుత్, ఉచిత రవాణా, రుణ మాఫీ, రాయితీలు తదితర పేర్లతో అమలు చేస్తున్న ఉచిత పథకాలకే భారీగా నిధులు ఖర్చు చేస్తున్నదని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై మోయలేని భారం పడుతోందన్నారు. కానీ, రిటైరైన ఉద్యోగుల బెనిఫిట్లు మాత్రం చెల్లించడం లేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. రాజ్యాంగంలోని 226వ అధికరణం ప్రకారం.. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని, అవి న్యాయ సమీక్ష కిందకు రావని వ్యాఖ్యానించింది. అయితే, ఉచిత పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారం గురించి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొంది. పిటిషనర్‌కు రావాల్సిన రిటైర్‌మెంట్ బెనిఫిట్లు పది వారాల్లో చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలిస్తూ పిటిషన్ విచారణను ముగించింది. కాగా, మెడికల్ ఏజ్ ఆధారంగా వికలాంగ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ ఇచ్చి తొలగించలేరని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. సిరికొండ మల్లేశ్ సహా పలువురు వ్యక్తులు తమను ఏకపక్షంగా ప్రభుత్వం తొలగించిందని ఆరోపిస్తూ దాఖ లు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. మెడికల్ ఏజ్ ఆధారంగా ఉద్యోగుల తొలగింపు చెల్లదని

# భారత సైన్యం పోరాటం అద్భుతం : హరీశ్‌రావు







సిద్దిపేట : పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం అద్భుతంగా పోరాటం చేస్తోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశంసించారు. పహల్గాంలో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు. సిద్దిపేటలో శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ సంతోషిమాత దేవాలయంలో 108 హోమ కుండాలతో హనుమాన్ యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.ఈ హోమంలో పాల్గొన్న భక్తులందరికీ పేరుపేరునా నమస్కారం. దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా ఈ హోమం సిద్దిపేటలో జరగడం చాలా సంతోషంగా ఉంది. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, భారతదేశంలో శాంతి నెలకొలపాలని దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీస్సులతో చేసే ఈ హోమం ఫలించాలని కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. మన సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణలో ఈ భక్తి కార్యక్రమం మొట్టమొదటగా సిద్దిపేటలో ప్రారంభించడం జరిగిందని హరీశ్‌రావు పేర్కొన్నారు.ముఖ్యంగా యువతను భక్తి మార్గంలో నడిపించడానికి, సక్రమంగా క్రమశిక్షణతో నడిచేందుకు ఈ హనుమాన్ దీక్ష ఉపయోగపడుతోంది. కొంతమంది యువత దీక్ష పట్టిన సమయంలో మండుతున్న ఎండలో చెప్పులు లేకుండా తిరుగుతుంటారు.వారు భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. ప్రజలు చెడు మార్గాన్ని అనుసరించకుండా, మంచి మార్గంలో వెళ్లడానికి ఇలాంటి వారు స్ఫూర్తిగా నిలుస్తారు. భగవంతుని పూజిస్తూ, తల్లిదండ్రులను పూజిస్తూ, కష్టాన్ని నమ్ముకుని జీవితంలో పైకి రావాలి అని హరీశ్‌రావు అన్నారు. ఈ రోజు సాయంత్రం సిద్దిపేట క్యాంప్ ఆఫీస్‌లో దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో భిక్ష, భజన కార్యక్రమం ఉంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ అందరినీ కోరుతున్నాను. ప్రతి సంవత్సరం కోమటి చెరువులో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. తెప్పోత్సవం అంటే ఎక్కడో విజయవాడలో లేదా ఇంకెక్కడో చూసేవాళ్లం. ఇప్పుడు కాళేశ్వరం నీళ్లతో కోమటి చెరువును నింపి, గోదావరి నీళ్లలో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. ఈ సారి కూడా సిద్దిపేట కోమటి చెరువులో అద్భుతంగా తెప్పోత్సవం నిర్వహించుకుందాం అని హరీశ్‌రావు అన్నారు.

## 9వ సారి రక్త దానం చేసిన గొల్లపెల్లి హరీష్



చొప్పదండి /కరీంనగర్, మే 12( అక్షరం న్యూస్)
కరీం నగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామస్తులు గొల్ల పెల్లి హరీష్ హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రి లో అత్యవసర సమయములో ఒక మహిళకి తన బి పాజిటివ్ రక్తాన్ని 9వ సారి దానం చేసారు. తన సోదరుడి రక్త దానం లో బ్లడ్ డొనేట్ మోటివేటర్ గొల్ల పెల్లి నరేష్ పాల్గొని అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు పెళ్లిరోజు, వివిధ శుభకార్యాలు రోజులలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని గొల్లపెల్లి నరేష్ కోరారు.

## 18 సంవత్సరాల తరువాత... కుటుంబ సభ్యుల చెంతకు మహిళ

జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మే 12: పద్దెనిమిది సంవత్సరాల తర్వాత మతిస్థిమితం కోల్పోయిన మహిళ స్వచ్ఛంద సంస్థ
సహకారంతో తిరిగి కుటుంబ సభ్యుల చెంతకు చేరిన సంఘటన మండలంలోని కన్నాయిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన చింత సోమయ్య-వెంకటమ్మ కూతురు ఎల్లమ్మను మండలంలోని కన్నాయపల్లి కి చెందిన యాదయ్యతో 2002లో వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమారులు జన్మించాక ఎల్లమ్మ మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుండి వెళ్లి పోయింది. ఆమె ఆచూకి కోసం కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా జాడ కన్పించక పోవడంతో విసిగి వేసారిపోయారు. కేరళ రాష్ట్రంకు వెళ్లిన ఎల్లమ్మను అక్కడి ఆకాష్ ప్రవల్ స్వచ్ఛంద సంస్థ చేరదీసి మానసిక వ్యాధి నిపుణుల వద్ద ఆరోగ్య పరీక్షలతో పాటు చికిత్స చేయించారు. ఇటీవల అదే స్వచ్ఛంద సంస్థలో పని చేస్తున్న దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాషిపెల్లి యాకయ్యతో తాను జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామానికి చెందిన మహిళను అని చెప్పింది. దీంతో పూర్తి వివరాలు తెలుసుకున్న యాకయ్య దేవరుప్పుల, కన్నాయిపల్లి గ్రామస్తులకు సమాచారం అందించాడు. ఎల్లమ్మ భర్త. పెద్ద కుమారుడు మరణించినట్లు తెలుసుకున్నారు. ఎల్లమ్మది కన్నాయి పల్లి గ్రామంగా నిర్ధారించుకున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిదులు ఎలిషాబెత్, ఓం సుభాషి, జెత్రుది సోమవారం ఎల్లమ్మను తీసు కుని కన్నాయిపల్లి గ్రామానికి వచ్చారు. ఎల్లమ్మను పంచాయతీ కార్యదర్శి భాస్కర్, చిన్న కుమారుడు అరవింద్ కు అప్పగించారు

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా కడియంకు సవాల్ విసిరిన రాజయ్య



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )మే 12: కేసీఆర్ కుటుంబంపై అవాక్కులు చవాక్కులు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు తాటికొండ రాజయ్య మండిపడ్డారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికయిన కన్నాయిపల్లి గ్రామంలో తాటికొండ రాజయ్య సోమవారం పర్యటించి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ రైతు రుణమాపి, రైతు భరోసా, ఆత్మీయ భరోసా అందరికి అందుతున్నాయా అని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలెట్ గ్రామంలో సైతం ప్రభుత్వ పదకాలు సక్రమంగా అమలు కావడం లేదని. ఇం దిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కడియం శ్రీహరి అనుచరుల ఇంట్లో జరుగుతుందని విమర్శించారు. అభివృద్ధిపై దమ్ముంటే నియోజకవర్గ కేంద్రంలోని బొడ్రాయి వద్ద బహిరంగ చర్చకు రావాలని కడియం శ్రీహరికి సవాల్ విసిరారు,నేను అభివృద్ధి చేసిన గణాంకాలతో నేను వస్తా..నీవు చేసిన అభివృద్ధి గణాంకాలతో నువ్వు రావాలని డిమాండ్ చేశారు. కడియం బీఆర్ఎస్, కేసీఆర్ కు చేసిన మోసాన్ని నియోజకవర్గ ప్రజలు ఇప్పటికి మర్చిపోలేదని, సరైన సమయంలో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా పార్టీలకతీతంగా అర్హులైన అందరికి ప్రభుత్వ పథకాలు అము చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓఆర్ఎస్ మండల ఇన్చార్జీ వై.కుమార్ గౌడ్, మండల కో-ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, బండి కుమారస్వామి, చాట్ల అంజనేయులు, పుంద్రు సంజీవ రెడ్డి, గాల్ రెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఖమ్మంకు మొదటిసారి వచ్చిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాంను కలిసి సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరంన్యూస్)
ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఆదివారం ఖమ్మం కు మొదటిసారి వచ్చిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం సార్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు , ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య , మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , స్వరూప , ధనలక్ష్మి , అనంతలక్ష్మి , పద్మ లు కలిసి సన్మానించారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు నెరవేరుస్తా అన్న హామీలు 250 గజాల స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , పించలను ఇచ్చే విధంగా ఉద్యమకారుల తరఫున ప్రభుత్వంతో మాట్లాడి అమలయ్యే విధంగా చూడాలని కోరారు. .

## ఆర్టీసీ బస్సులో బంగారు అభరణాల చోరి



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) మే 12: బంగారు అభరణాలు చోరికి గురైన సంఘటన జనగామ నుండి హన్మకొండకు వెళ్లే ఆర్టీసీ బస్సులో సోమవారం చోటు చేసుకుంది. ఈ మేరకు రఘునాథపల్లి బస్ స్టేషన్ లో గుర్తించిన బాధితురాలు కండక్టర్ కు బంగారు అభరణాలు చోరికి గురైన విషయాన్ని తెలుపగా, కండక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డ్రైవర్ రాముకు తెలుపగా బస్సును నేరుగా రఘునాధపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లాడు. పోలీసులు బస్సులో ప్రయాణిస్తున్న వారందరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అభరణాల అచూకీ లబించ లేదు. పోలీసుల కదనం ప్రకారం.. దేవరుప్పల మండలం కామారెడ్డిగూడెంకు చెందిన చిత్తలూరి మమత జనగామలో హన్మకొండకు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కింది. బస్సులో 96 మంది ప్రయాణీకులున్నారు.మమత తన హ్యాండ్ బ్యాగులో సుమారు 13.5 తులాల బంగారు అభరణాలను తీసుకెళ్తుండగా, బస్సులో ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు తెలుస్తుంది. జనగామ నుండి బయలుదేరిన బస్సులో నండి యశ్వంతపూర్ లో ఒకరు, నిడిగొండలో ఆర గురు దిగినట్లు కండక్టర్ తెలిపారు. ర ఘునాధపల్లి బస్ స్టేషన్ లో సైతం సుమారు 20 మంది ప్రయాణీకులు దిగారు. అప్పటి వరకు హ్యాండ్ బ్యాగును చేతికి వేసుకొని ఉన్న మమత తన బ్యాగు ఒక సైడు జీప్పు తెరచి ఉండడం గమనించి వెంటనే క%శీ% డక్టర్ తెలిపారు. బాధితురాలు మమత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐఐ డి.నరేష్ తెలిపారు.

## అంజయ్య నగర్ లో మహిళలపై కబ్జాదారుల దాడి





కొండాపూర్ మే 12 అక్షరం క్రైమ్ ప్రతినిధి
కొండాపూర్ పరిధిలోని అంజయ్య నగర్ లో కబ్జాదారులు మరోసారి రెచ్చిపోయారు. ఓ ఇంటి మీద దాడి చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన కబ్జాదారులను అడ్డుకున్న మహిళలపై దాడి చేసి గాయపరిచారు. తమ మీద జరిగిన దాడిపై మహిళలు రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అంజయ్య నగర్ లో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు బాధితుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వేనెంబర్ 136లో గల అంజయ్య నగర్ లో ముత్తోజు మధు అనే వ్యక్తి తన కుటుంబంతో గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. మధు సదరు స్థలంలో నిర్మించుకున్న ఇంటికి జిహెచ్ఎంసి నుంచి ఇంటి నెంబరు 209/136/1/ఏ ను పొందడంతో పాటు విద్యుత్ కనెక్షన్, మంజీర నీటి కనెక్షన్ పొందాడు. కాగా వీరి ఇంటి ఎదురుగా ఉండే షేక్ రహీం, చాంద్ పాషా లు కొన్ని రోజుల క్రితం సదరు స్థలం తమదంటూ వచ్చారు. నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి తమ స్థలం కబ్జాకు యత్నించారని బాధితులు వాపోయారు. ఒకసారి ఇతరుల వద్ద నుంచి కొనుగోలు చేశామని... మరోసారి శేరిలింగంపల్లి రెవెన్యూ కార్యాలయం తమకు పట్టా మంజూరు చేసిందంటూ ఆక్రమించేందుకు ప్రయత్నించారని అన్నారు.మధు ఇంట్లో లేని సమయంలో ఇంటి మీద దాడి చేసి ఆక్రమించేందుకు ప్రయత్నించగా షేక్ రహీం చాంద్ పాషాల మీద రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు గతంలో కేసు నెంబర్ 283/2025 కేసు నమోదు చేశారని బాధితులు తెలిపారు. అనంతరం కబ్జాదారులు కోర్టుకు వెళ్లడంతో ప్రస్తుతం వివాదం కోర్టులో ఉందన్నారు. కాగా సోమవారం సాయంత్రం మధు ఇంట్లో లేని సమయంలో షేక్ రహీం, అతని భార్య, షేక్ చాంద్ పాషా, అతని భార్య కలిసి ఒక్కసారిగా మధు ఇంటిపై దాడి చేశారని ఇంటిని కూల్చివేసేందుకు ప్రయత్నించగా.. మధు భార్య నిర్మల, కుమార్తె అమనిలు వీరిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో రహీం, చాంద్ పాషా, వారి అనుచరులు కలిసి నిర్మల, ఆమనిల మీద దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించారు. ఈ విషయమై బాధితులు డయల్ 100 కు ఫోన్ చేయగా రాయదుర్గం పోలీసులు సంఘటనస్థలికి చేరుకొని ఇరువర్గాలను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు. తమపై జరిగిన దాడిపై ఆమని, నిర్మలలు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల పిర్యాదును స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 12/ తల్లాడ (అక్షరంన్యూస్)
తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన గొల్లమందల సుబ్బు దుర్గ పుత్రిక హర్ష ఓణీల అలంకరణ వేడుక హర్షిత్ దాస్ పంచల వేడుక కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారులను అక్షింతలు వేసి దీవించారు.అదేవిధంగా: కేశ్వవపురం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు రావూరి ఇజ్రాయిల్ రజిత కుమారుల చిరంజీవి కార్తీక్ రాజేష్ల పంచల మహోత్సవం వేడుక కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డాక్టర్ మాట్టా దయానంద్ విజయ్ కుమార్
హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, తూము బాబు , రాయల రాము, కొమ్మినేని వెంకటేశ్వరావు, గుర్రం శ్రీను
వారాల అజయ్, ఎర్రి కృష్ణారావు, రవీంద్ర, ఆది, వెంకటేశ్వర్లు , చిన్నం శెట్టి శ్రీనివాసరావు,సాదం రమేష్, యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ లకు ఎఎస్ఐ లుగా పదోన్నతి..

### పదోన్నతితో విధుల పట్ల బాధ్యతలు కూడా పెరుగుతాయి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
పదోన్నతులతో విధుల పట్ల మరింత బాధ్యతలు కూడా పెరుగుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. సోమవారం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఎఎస్ఐ లుగా పదోన్నతి పొందిన సిబ్బంది నీ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులతో మాట్లాడుతూ... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీస్ సేవలు అందించాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెరిగే రీతిలో ప్రజలతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## తమకు అలవెన్సులు ఇవ్వాలని ఎన్టిపిసి కన్జర్వెన్సీ కార్మికులు సివిల్ ఆఫీస్ ముందట నిరసన విధుల బహిష్కరణ





జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టిపిసి టౌన్షిప్ లో గత 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులపలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్మికులకు రావలసిన 1020 రూపాయలు 16 నెలలనుండిరావలసిన ఏరియర్స్ ఇప్పటివరకు రాలేదు అలాగే గత 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికుల ను 60 సంవత్సరాలు పైబడిన అని చెప్పి ఎన్ టి పి సి యాజమాన్యం డిపెండెంట్ పెట్టుకోమని ఆదేశించినది. డిపెండెంటు లో వచ్చినటువంటి కార్మికులను కంటిన్జెన్సీ పేరుతోభద్రత లేకుండా చేస్తూ ఇప్పటికే నాలుగు కార్మికులనుపనినుండి ఆపడం జరిగింది, అలాగే పదో తారీకు లోపల పడాల్సిన జీతాలు ఇప్పటివరకు పడలేదు, పైవిషయాలను నిరసిస్తూ సోమవారం టౌన్షిప్ సివిల్ ఆఫీస్ దగ్గర అర్ధ గంట సేపు నిరసన కార్యక్రమాలు చేయడం జరిగినది అనంతరం సంబంధిత అధికారి అయినటువంటి ఏజీఎం ఉమేష్ కుమార్ చెడ్డ వచ్చి మీ సమస్య ఈరోజు మాట్లాడి పరిష్కరిస్తామని అనడంతో వారి హామీ మేరకు యధావిధిగా అందరు కార్మికులు విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నుండి చిలుక శంకర్ పి. స్వామి తో పాటు సూపర్వైజర్లు 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

## ఈటెలకు మతి తప్పింది

### పదవి కోసం సిఎంపైనే దుర్భాషలా

### మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్,మే12అక్షరం న్యూస్
ఈటెల రాజేందర్ ముందు నీ పిచ్చి వాగుడు కట్టి పెట్టి.. ఈ పిచ్చి ప్రేలాపనలు ఆపు అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఇంత కాలం రాజకీయాల్లో ఉండి చివరకు ఈ స్థితికి వస్తావని మేం అనుకోలేదని,ఈటెల రాజేందర్, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈటెల మర్యాదస్తుడు అనుకున్నాం.. కానీ, ఆయనకు మతి తప్పిందని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కావాలంటే మీ అధిష్టానాన్ని కాక పట్టుకో.. కానీ మా ముఖ్యమంత్రిని బూతులు తిడితే పదవి వస్తుందనుకోవడం నీ అవివేకానికి నిదర్శమని ఆయన అన్నారు. శాడిస్ట్, సైకో అని మాట్లాడావు.. మాకు అంతకు మించిన మాటలు కూడా వచ్చు.. అది గుర్తు పెట్టు-కో అని అన్నారు. 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉండి నా కొడకా అన్న పదాలు వాడుతున్నవంటే నీ మానసిక స్థితి అర్థమవుతూనే ఉందని, నీ నీచ రాజకీయం కోసం మా ముఖ్యమంత్రి పైన దిగజారుడు భాష ఉపయోగిస్తే మాత్రం సహించమని ఆయన అన్నారు. మీరు నీచ భాష ఆపకపోతే మేం అంతకు మించిన భాషను వాడాల్సి వస్తోందని ఆయన అన్నారు.

## ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త ఆత్మహత్య

**కావేరిలో డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ బాడీ**



బెంగళూరు,మే12అక్షరం న్యూస్

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు. 2022లో దేశం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ మైసూరులోని విశ్వేశ్వర నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అక్కమహాదేవి రోడ్డులో నివసిస్తున్నారు. ఆయన స్కూటర్ నది ఒడ్డున దొరికింది. ప్రాథమిక దర్యాప్తులో అతను మూడు రోజుల క్రితం శ్రీరంగపట్నంలోని సాయిబాబా ఆశ్రమం సమీపంలోని నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. డాక్టర్ ఎస్ అయ్యప్పన్ మూడు రోజుల క్రితం తన ఇంటి నుండి బయటకు వెళ్లారు. అతను తిరిగి రాకపోవడంతో, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. తరువాత పోలీసులు గాలింపులు చేపట్టగా కావేరి నదిలో ఆయన మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మైసూర్‌లోని కెఆర్ ఆసుపత్రికి తరలించారు. మరణానికి కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు.

## సేవాభావానికి పెట్టింది పేరు వారు

**ఆస్పత్రుల్లో నిరంతర సేవల్లో నర్సులు**

**మే12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం**



విశాఖపట్టణం,మే12అక్షరం న్యూస్

సేవాభావానికి సిస్టర్స్ పెట్టింది పేరు. ఆస్పత్రుల్లో రోగులకు సేవలు చేయడంలో నిరంతరాయంగా వారు చేస్తున్న కృషి అభినందనీయం. మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. ఆధునిక నర్సింగ్ స్థాపకురాలిగా పరిగణించబడే ఫ్లోరెన్స్ నైటింగేల్ (1820-1910) పుట్టినరోజున అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సుల కృషి మరువలేనిది. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సులు సమాజానికి అందించే విలువైన సేవను గుర్తుంచు కోవడానికి మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా పాటిస్తారు. ఈ సంవత్సరం నర్సుల దినోత్సవ సందేశం 'మన నర్సులు - మన భవిష్యత్తు : నర్సుల సంరక్షణ ఆర్థిక వ్యవస్థలను బలపరుస్తుంది' గా పిలుపునిచ్చారు. అధికారికంగా నర్సులను, వారి సహకారాన్ని గుర్తించే ఆలోచన 20వ శతాబ్దం మధ్యలో రూపుదిద్దుకోవడం ప్రారంభమైంది. 1953లో, యుఎస్ ఆరోగ్య, విద్య మరియు సంక్షేమ శాఖ అధికారిణి డోరతీ సదర్లాండ్ ఈ ఆలోచనను అధ్యక్షుడు డ్వైట్ డి. ఐసెన్‌హోవర్‌కు ప్రతిపాదించారు. కానీ ఆ సమయంలో దానిని ఆమోదించలేదు. అయితే 1965లో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సస్ (ఐసిఎన్) మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించడం ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులను గౌరవించడానికి మే 12ను 1974లో అధికారికంగా ప్రపంచవ్యాప్త వేడుకగా ప్రకటించారు. భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగానికి మలయాళీ నర్సుల సహకారం ప్రత్యేకమైనది. వారి అంకితభావం, కరుణతో, మలయాళీ నర్సులు స్వదేశంలో మరియు విదేశాలలో సమానంగా అంగీకరించబడ్డారు. క్లిష్ట పరిస్థితులలో కూడా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో వారు కరుణతో కూడిన సేవలను అందిస్తారు. కేరళకు చెందిన నర్సులు గల్ఫ్ దేశాల నుండి యునై-టె-డ్ స్టేట్స్, యూరప్‌కు సేవలను అందిస్తున్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో మలయాళీ నర్సుల సేవను ప్రపంచం మొత్తం గుర్తించింది. నిపా వైరస్‌తో మరణించిన సిస్టర్ లిని పుతుస్సేరి మలయాళీలకు గర్వకారణం, బాధాకరమని అనేకమంది పేర్కొంటు-న్నారు. వారి అంకితభావం, ఓర్పు, ప్రేమపూర్వకంగా పేషెంట్ల బాధ నుండి ఉపశమనం అందిస్తున్న మలయాళీ నర్సులకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. సంక్షోభ సమయాల్లో ఆదుకున్నందుకు, రోగులను జాగ్రత్తగా చూసుకున్నందుకు, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినప్పుడు చిరునవ్వుతో వీడ్కోలు పలికినందుకు ధన్యవాదాలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులందరికీ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

న్యూఢిల్లీ,మే12(అక్షరం న్యూస్

ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్దాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివారాణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్దాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్దాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది.

ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ద నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం



వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు.

ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వంసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. ఎఫ్-16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది. దీంతో దిక్కుతోచక అమెరికా కాళ్లు పట్టుకుంది. ఇదే అదనుగా ట్రంప్ వేలు పెట్టాడు. ట్రంపం తీరు స్వదేశంలోనే వివాదాస్పందగా ఉంది. ఈ క్రమంలో అతడి సూచనలు పాటించాల్సిన అవసరం లేదు. పాక్‌ను అంతకన్నా నమ్మాల్సిన అవసరం కూడా లేదు.

# చర్చలకు ముందురోజు ప్రశాంతత

- **ఆదివారం నుంచి సోమవారం వరకు నిశ్శబ్దం**
- **వెనక్కి తగ్గిన పాక్..సరిహద్దుల్లో ఆగన కాల్పుల మోత**



న్యూఢిల్లీ,మే12(అక్షరం న్యూస్

ఆపరేషన్ సిందూర్ తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో.. సోమవారం ఇరుదేశాల డీజీఎంవో స్థాయిలో మధ్య చర్చలు జరుగనున్న క్రమంలో పాక్ దారికి వచ్చినట్లే కనిపిస్తోంది. శనివారం రాత్ర మరోమారుకాల్పులకు తెగబడడంతో భారత్ ఆపరేషన్ సింధూర్ ముగియలేదని, గట్టిగా బదులిచ్చింది. ఈక్రమంలో ప్రస్తుతంలో సరిహద్దు పరిస్థితిపై సైన్యం ప్రకటన చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాత్రి కాల్పులు జరుగలేదని పేర్కొంది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోలేదని సైన్యం పేర్కొంది. ఇటీవల రోజుల్లో తొలిసారిగా రాత్రి వేళ ప్రశాంతమైన వాతావరణం కనిపించిందని చెప్పింది. ఇదిలా ఉండగా.. సోమవారం ఇరుదేశాల జీడీఎంవోలు హాట్‌లైన్‌లో కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై చర్చించే అవకాశం ఉండడంతో పాక్ కాల్పులకు తెగబడకుండా సంయమనం పాటించింది. ఈ నెల 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగిన విషయం తెలిసిందే. అవగాహన ఉల్లంఘనలపై పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్‌లో భారత్ సందేశం పంపింది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరించింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఉగ్రదాడికి పాకిస్తాన్‌లో ఉగ్రమూకలే కారణమని భారత్ గుర్తించింది. ఈ క్రమంలో మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేఈలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దాంతో భారత సైన్యం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది. కాల్పుల విరమణ ప్రాధాన్యతగా అంగీకారాన్ని పాకిస్తాన్ తెలిపింది. ముందస్తు, తదుపరి షరతులు లేకుండానే చర్చలు జరగాలని భారతదేశం పేర్కొంది. ఇప్పటికే శనివారం 3.35గంటల కు భారత్ డీజీఎంఓతో హాట్‌లైన్‌లో పాకిస్తాన్ డీజీఎంఓ మాట్లాడారు. కాల్పుల విరమణ అంశాన్ని ప్రతిపాదించి.. వెంటనే అమలు చేయాలని పాకిస్తాన్ కోరింది. 48 గంటల పాటు కాల్పుల విరమణ అమలు తర్వాత చర్చలకు పాకిస్తాన్ అంగీకరించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని భారతదేశం తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి మిశ్రీ ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం భారతదేశం సరిహద్దు వెంట కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ సైన్యం నియమాన్ని ఉల్లంఘించి కాల్పులు జరిపారు. ఈ విషయంపై శనివారం రాత్రే పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోమని, తమ సైన్యం తగిన రీతిలో సమాధానం చెబుతోందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి తీవ్రంగా హెచ్చరించింది. ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్టు- భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టు-కున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొదటిరోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి భారత బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 35 నుంచి 40 మంది పాక్ జవాన్ల హతమైనట్టు- చెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులతో పాక్ వణికిపోయిం దన్నారు. అయితే పౌరులే లక్ష్యంగా మనపై పాక్ దాడులు జరిపి తగిన మూల్యం చెల్లించుకుందని చెప్పారు. ఐఏఎఫ్ ఇన్‌స్టలేషన్లను పాక్ టార్గెట్‌గా చేసుకుని దాడులు జరిపినట్టు- మార్షల్ అవదేశ్ కుమార్ చెప్పారు. అయితే వాటిని మధ్యలోనే అడ్డుకోవడంతో భూతలంపై ఎలాంటి నష్టం

జరగలేదన్నారు. వెస్ట్రన్ ఫ్రంట్ వెంబడి ఎయిర్ బేస్‌లు, కమాడ్ సెంటర్లపై దాడులను పూర్తి సమన్వయంతో తిప్పికొట్టామని, ఎలాంటి దాడులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామని మార్షల్ భార్తి చెప్పారు.

## నందమూరి కుటుంబంలో మరో తారకరామారావు



నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ- ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.

## మదర్స్ డే రోజు ఆమెకు ప్రత్యేకం



కవలలకు జన్మనిచ్చిన హాలీవుడ్ నటి అంబర్ హర్డ్

హాలీవుడ్ యాక్టర్ అంబర్ హర్డ్ 2025 మదర్స్ డే సందర్భంగా కవల పిల్లలకు జన్మనిచ్చింది. కుమార్తె అగ్నెస్, కుమారుడు ఓషన్‌లకు జన్మనిచ్చినట్లు- పిల్లల పాదాల ఫోటోను షేర్ చేస్తూ..తన ఇన్‌స్టాగ్రామ్ లో ఈ శుభవార్తను తెలిపింది. 2025 మదర్స్ డే నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎన్నో ఏళ్లుగా నేను నా కుటుంబం కంటున్న కలలు ఈ ఏడాది పూర్తయినందుకు, మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఈ రోజు నేను అధికారికంగా మా 'హర్డ్ గ్యాంగ్'లోకి కవలలను ఆహ్వానిస్తున్నాను. నా కుమార్తె అగ్నెస్ నా కుమారుడు ఓషన్ నా చేతులను నిండుగా ఉంచారు. నాలుగేళ్ల క్రితం నా మొదటి పాప ఊనాగ్‌కు జన్మనిచ్చినప్పుడు, నా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఎక్కువ ఆనందంతో పొంగిపోవడం సాధ్యం కాలేదు. కానీ ఇప్పుడు నేను మూడు రెట్లు- ఎక్కువ ఆనందంతో ఉన్నాను. నా సొంతంగా నా ఇష్టానుసారం, నా సంతానోత్పత్తి సవాళ్లను అధిగమించి, తల్లి కావడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభవం. ఈ విషయంలో నేను ఈ బాధ్యతను ఆలోచనాత్మకంగా ఎంచుకోగలిగినందుకు ఎప్పటికీ ఆనందంగా ఉంది. ప్రపంచంలోని తల్లులందరికీ, నా కలల కుటు-ంబంతో కలిసి నేను మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రేమతో మీ అంబర్' అంటూ రాసుకొచ్చింది.



# పాన్ ఇండియా పేరుతో వంచన

అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు



తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్ట్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1శాతం మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ కలెక్షన్ల కోసం ఎక్కువ సినిమాలు తీయడం వల్ల సినిమా నిర్మాణ నాణ్యత దెబ్బతింటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్



పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.

# కోహ్లీ సత్తా చూపించి కెరీర్‌ను గొప్పగా ముగించాలి

### భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్

టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. విరాట్ కోహ్లీ బీసీసీఐకి సమాచారం ఇచ్చాడు. ఈ విషయంలో ఫ్యాన్స్‌తో పాటు క్రీడా లోకం ఆశ్చర్యానికి గురైంది. విరాట్ రిటైర్మెంట్ కావద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. అభిమానుల నుంచి అనుభవజ్ఞులైన క్రికెటర్ల వరకు విరాట్ కోహ్లీని ఒప్పించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా.. భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ కూడా విరాట్ రిటైర్మెంట్ తీసుకోవద్దని సలహా ఇచ్చాడు. దీనితో పాటు విరాట్ ఇప్పుడు టెస్ట్ నుంచి ఎందుకు రిటైర్ కాకూడదో కూడా మహ్మద్ కైఫ్ చెప్పాడు.విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో క్రికెట్ వర్గాలు ఆయనను అలా చేయవద్దని ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నాయి. భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ కూడా కోహ్లీని రిటైర్ కావద్దని విజ్ఞప్తి చేశాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ గురించి బీసీసీఐకి తెలియజేశాడు. ఈ వార్త వచ్చినప్పటి నుంచి ఇది ప్రతిచోటా చర్చించబడుతోంది. జూన్ 20న ఇంగ్లాండ్‌తో ప్రారంభమయ్యే 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాలని కోహ్లీని కోరుతూ మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేశాడు.మహ్మద్ కైఫ్ సోషల్ మీడియాలో విరాట్ కోహ్లీ కోసం ఒక ప్రత్యేక సందేశం ఇచ్చాడు. విరాట్ కోహ్లీ ఇంగ్లాండ్ వెళ్లి తన సత్తా చూపించి కెరీర్‌ను గొప్పగా ముగించాలని ఆయన అన్నారు. టీ20 ప్రపంచ కప్ లాంటి గొప్ప విజయంతో విరాట్ కోహ్లీ తన కెరీర్‌ను ముగించాలని కూడా కైఫ్ అన్నాడు. భారత సింహం విరాట్ కోహ్లీ ఇప్పుడు విశ్రాంతి తీసుకునే మూడ్‌లో ఉన్నాడని కైఫ్ పేర్కొన్నాడు. కోహ్లీ మనసు రిటైర్మెంట్ వైపు పయనిస్తోందని.. ఇంగ్లాండ్ వెళ్లి అక్కడ తన సత్తాను నిరూపించుకుని.. కెరీర్‌ను గొప్పగా ముగించాలని తాను అనుకుంటున్నానని అన్నాడు.మహ్మద్ కైఫ్ కంటే ముందు బ్రియాన్ లార్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ వింటి దిగ్గజాలు కూడా కోహ్లీని రిటైర్ కావద్దని కోరారు. ఇంగ్లాండ్ సిరీస్‌లో కోహ్లీ అనుభవం భారత్‌కు అవసరమని నవజ్యోత్ సింగ్ సిద్ధూ అన్నారు. బ్రియాన్ లారా కూడా సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. టెస్ట్ క్రికెట్‌కు విరాట్ అవసరం చాలా ఉందని.. కోహ్లీ రిటైర్ కాబోడని లారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. విరాట్ కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో మిగిలిన కాలంలో 60 కంటే ఎక్కువ సగటును కలిగి ఉంటాడని బ్రియాన్ లారా అన్నారు.విరాట్ కోహ్లీ 2011లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ 123 టెస్ట్ మ్యాచ్‌ల్లో 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. అందులో 30 సెంచరీలు ఉన్నాయి. రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ తర్వాత టెస్ట్ క్రికెట్‌లో భారత్‌కు విరాట్ కోహ్లీ బలమైన స్తంభంగా ఉన్నాడు. భారత క్రికెట్ జట్టులో కోహ్లీ ముఖ్యమైన ఆటగాడిగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ అభిమానులు, చాలా మంది మాజీ క్రికెటర్లు అతను టెస్ట్ క్రికెట్ ఆడటం కొనసాగించాలని కోరుకుంటున్నారు. కోహ్లీ తమ మాట విని ఇంగ్లాండ్ తో జరిగే టెస్ట్ సిరీస్‌లో ఆడతాడని అందరూ ఆశిస్తున్నారు. ఇది భారత జట్టుకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.

## కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడు

### క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ స్పందించాడు. కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడని కొనియాడని సచిన్.. తన ఆటతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచాడని చెప్పాడు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ మరింత సక్సెస్ సాధించాలని ఆకాంక్షించాడు. విరాట్ కోహ్లీ సోమవారం సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగభరితమైన పోస్ట్‌తో టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. గుండె నిండా సంతోషంతో తనకు నచ్చిన ఆట నుంచి తప్పుకుంటున్నానని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు.కోహ్లీ రిటైర్మెంట్‌పై ఎక్స్‌వేదికగా స్పందించిన సచిన్.. ఓ సంఘటనను గుర్తు చేసుకున్నాడు. తన చివరి టెస్ట్ మ్యాచ్ రోజు కోహ్లీ చేసిన పని ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపాడు. 'కోహ్లీ.. నువ్వు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో నాకు ఓ అద్భుతమైన ఘటన గుర్తుకొచ్చింది. 12 ఏళ్ల క్రితం నా చివరి టెస్ట్ మ్యాచ్ సందర్భంగా.. నువ్వు మీ దివంగత తండ్రి ఇచ్చిన ఓ దారాన్ని నాకు బహుమతిగా ఇచ్చేందుకు ప్రయత్నించావు. అది నీ వ్యక్తిగతమైనది కావడంతో నేను స్వీకరించలేకపోయాను. అయితే ఆ చర్య నా హృదయాన్ని హత్తుకుంది. నా మనసులో చిరస్థాయిగా ఉండిపోయింది.అలాంటి దారాన్ని నేను ఇవ్వలేను. దయచేసి నా అభిమానాన్ని,



అభినందనలను స్వీకరించండి. నీ ఆటతో ఎంతో యువ క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చావు. పరుగుల కంటే ఎక్కువే ఈ భారత క్రికెట్‌కు అందించావు. నీ అద్భుతమైన కెరీర్‌కు అభినందనలు.'అని సచిన్ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో 123 టెస్ట్‌లు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో కోహ్లీ సక్సెస్‌ఫుల్ టీమిండియా కెప్టెన్. అతని సారథ్యంలో 68 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా 40 మ్యాచ్‌లు గెలిచింది. మరో 770 పరుగులు చేస్తుంటే కోహ్లీ 10వేల పరుగుల క్లబ్‌లో చేరేవాడు.

# కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్



ఇంగ్లాండ్ పర్యటనకు ముందుకు టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్?కు రిటైర్మెంట్? ప్రకటిస్తారని వస్తున్న వార్తలే నిజమయ్యాయి. తాజాగా కింగ్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. 2011లో జమైకాలోని కింగ్‌స్టన్‌లో వెస్టిండీస్‌పై అరంగేట్రం చేసిన విరాట్, సుమారు 14 ఏళ్ల పాటు అద్భుతమైన కెరీర్‌ను ఆస్వాదించాడు. అలా తన టెస్ట్? కెరీర్?లో నమోదైన కోహ్లీ రికార్డులను ఓసారి నెమరవేసుకుందాం.14 ఏళ్లపాటు భారత్ తరఫున టెస్టులకు ప్రాతినిధ్యం వహించిన విరాట్, తన కెరీర్‌లో 123 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. భారత కెప్టెన్‌గా అత్యధిక పరుగులు (5864) చేశాడు. మొత్తం 30 సెంచరీలు బాదాడు. కాగా, 2025 జనవరి 3వ తేదీన ఆస్ట్రేలియాతో కోహ్లీ చివరి టెస్టు ఆడాడు. టీమ్ ఇండియా తరఫున టెస్ట్?లో అత్యంత విజయవంతమైన కెప్టెన్?గా నిలిచాడు విరాట్ కోహ్లీ. 68 టెస్టులకు నాయకత్వం వహించిన అతడు 58.82 విజయశాతంతో 40 విజయాలు సాధించాడు.కోహ్లీ నాయకత్వంలో టీమ్ ఇండియా విదేశాల్లో ల్యాండ్ మార్క్ విజయాలు సాధించింది. వాటిలో ఫస్ట్ అండ్ బెస్ట్ ఆస్ట్రేలియా సిరీస్ విజయం (2018-2019). ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి ఆసియా కెప్టెన్?గా రికార్డు సృష్టించారు.టెస్ట్?ల్లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన టీమ్?ఇండియా ప్లేయర్?గా విరాట్?(7) నిలిచాడు. సచిన్, సెహ్వాగ్? రికార్డులను బ్రేక్ చేశాడు. వరుసగా నాలుగు టెస్ట్ సిరీసుల్లో నాలుగు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక బ్యాటర్ కోహ్లీనే. రాహుల్ ద్రవిడ్, డ్రాన్ బ్రాడ్?మెన్?ను అధగమించాడు. విరాట్ కోహ్లీ 2008లో భారత్ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కానీ తన తొలి టెస్ట్ ఆడడానికి 3 సంవత్సరాలు వేసి ఉండాల్సి వచ్చింది. 2011 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళ్లింది. విరాట్ కోహ్లీ జమైకాలో కింగ్‌స్టన్‌లోని సబీనా పార్క్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ మొదటి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 15 పరుగులు చేశాడు. అదే సంవత్సరం వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌పై విరాట్ కోహ్లీ తొలి అర్థ సెంచరీ చేశాడు.2012 ప్రారంభంలో ఆస్ట్రేలియా పర్యటనలో మొదటి రెండు టెస్టుల్లో విఫలమైన తర్వాత.. విరాట్ మూడో మ్యాచ్‌లో 75 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన చివరి టెస్టులో భారత్ ఓడిపోయింది కానీ విరాట్ 116 పరుగుల ఇన్నింగ్స్‌తో మెరిశాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ వెనక్కి తిరిగి చూడలేదు. విరాట్ కోహ్లీ భారత్ తరఫున



123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో కోహ్లీ 46.85 సగటుతో 30 సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ టెస్టుల్లో ఏడు డబుల్ సెంచరీలతో టెస్ట్ ఫార్మాట్‌లో తనను తాను ఒక లెజెండ్‌గా నిరూపించుకున్నాడు. అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ సునీల్ గవాస్కర్(4), సచిన్ టెండూల్కర్(6), వీరేంద్ర సెహ్వాగ్(6), రాహుల్ ద్రవిడ్(5) కంటే చాలా ముందున్నాడు. భారత్ తరఫున అత్యధిక టెస్టులు గెలిచిన కెప్టెన్‌గా కూడా విరాట్ రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా 40 టెస్టుల్లో విజయం సాధించింది. రెండు స్థానంలో ఉన్న ఎంఎస్ ధోని పేరు మీద 27 విజయాలు ఉన్నాయి. భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ మాత్రమే కోహ్లీ కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఈ ముగ్గురూ 10 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు. సెంచరీల పరంగా విరాట్ కోహ్లీ నాల్గవ స్థానంలో ఉన్నాడు. సెంచరీలలో కూడా సచిన్, ద్రవిడ్, గవాస్కర్ పేర్లు కోహ్లీ కంటే ముందున్నారు. తన కెరీర్‌లో చివరి టెస్టును ఆస్ట్రేలియాతో సిడ్నీలో ఆడాడు.

విరాట్ వీడ్కోలు.. కారణాలేంటి?

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కొత్త చక్రం జూన్‌లో ప్రారంభం కానుంది. ఒక చక్రం రెండు సంవత్సరాలు ఉంటుంది. దీని తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. రెండేళ్ల పాటు టెస్ట్ ఆడటం విరాట్ కోహ్లీకి కష్టమే. ఈ పరిస్థితిలో యువ ఆటగాళ్లు ఆడితే ఫైనల్ వచ్చే సమయానికి వారు మంచి అనుభవాన్ని పొందుతారు.విరాట్ కోహ్లీ చాలా కాలంగా టెస్టుల్లో అంతగా రాణించలేకపోతున్నాడు. 2019 చివరి నాటికి విరాట్ కోహ్లీ టెస్ట్ సగటు దాదాపు 55గా ఉంది. ఇప్పుడు అది 47 కంటే తక్కువకు పడిపోయింది. 2020 నుంచి విరాట్ టెస్టుల్లో కేవలం మూడు సెంచరీలు మాత్రమే చేశాడు. ఈ కాలంలో విరాట్ సగటు 35 కంటే తక్కువగా ఉంది.విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌లో తన బలహీనతలలో ఒకదానితో చాలా ఇబ్బంది పడ్డాడు. ఆఫ్ స్టంప్ వెలుపల బంతుల్లో విరాట్ కోహ్లీ ఎక్కువగా ఔట్ అవుతున్నాడు. గత ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ అలాగే ఔట్ అయ్యాడు. ప్రతిసారీ బంతి అతని బ్యాట్ అంచును తాకి ఔట్ అయ్యాడు.విరాట్ కోహ్లీ వయస్సు ప్రస్తుతం 36 సంవత్సరాలు. రెండేళ్ల తర్వాత అంటే 2027లో వన్డే ప్రపంచ కప్ జరగనుంది. రోహిత్ లాగే విరాట్ దృష్టి అంతా వన్డే ప్రపంచ కప్ పైనే ఉన్నట్లు అనిపిస్తోంది. భారత్ చివరిసారిగా 2023లో ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. ఆ జట్టు అక్కడ ఓడిపోయింది. టోర్నీలో అత్యధిక పరుగులు చేసినందుకు విరాట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కూడా నిలిచాడు.విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్‌తో విసిగిపోయాడు. విరాట్ కోహ్లీకి ఇక ఈ ఫార్మాట్‌లో ఆడాలనే కోరిక లేదు. ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా విరాట్ కోహ్లీ తన సహచరులతో చాలా సార్లు నా పని అయిపోయిందని చెప్పాడు.

## మిస్సయ్యే 5 భారీ రికార్డులు

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్ నుంచి ఎప్పుడైనా రిటైర్ కావచ్చు. కోహ్లీ రెడ్ బాల్ క్రికెట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. అయితే విరాట్ ఇప్పుడు రిటైర్ కావడం బీసీసీఐకి ఇష్టం లేదు. తన నిర్ణయంపై మళ్లీ ఒకసారి ఆలోచించుకోవాలని బీసీసీఐ విరాట్ కోహ్లీని కోరింది. ఇప్పుడు విరాట్ తన నిర్ణయాన్ని మార్చుకుంటాడో లేదో చూడాలి. విరాట్ తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే టెస్టుల్లో అనేక రికార్డులను కోల్పోతాడు. విరాట్ కోహ్లీ మిస్సయ్యే 5 రికార్డుల గురించి తెలుసుకుందాం. విరాట్ కోహ్లీ ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తే అక్కడ అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచే అవకాశం కూడా ఉంటుంది. ఇంగ్లాండ్‌లో 17 టెస్టుల్లో విరాట్ కోహ్లీ 33 సగటుతో 1096 పరుగులు చేశాడు. ఇంగ్లీష్ గడ్డపై సచిన్ 30 ఇన్నింగ్స్‌ల్లో 54 సగటుతో 1575 పరుగులు చేశాడు. ఈ పర్యటనలో దానిని అధిగమించే అవకాశం ఉంటుంది. వన్డే, టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగులు చేసిన గొప్ప బ్యాటర్‌గా రికార్డు సాధించనున్నాడు. విరాట్ కోహ్లీ వన్డేల్లో ఈ రికార్డును ఎప్పుడో దాటాడు కానీ



ప్రస్తుతం టెస్టుల్లో 9230 పరుగులు మాత్రమే చేశాడు. విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్ నిర్ణయానికి కట్టుబడి ఉంటే 10 వేల పరుగులు పూర్తి చేయడానికి ముందే టెస్ట్ క్రికెట్‌ను వదిలివేసినట్లు అవుతుంది. భారత్ ఇప్పటివరకు 589 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా.. ఆ జట్టు 181 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. సచిన్ టెండూల్కర్ గరిష్టంగా 72 విజయాలలో ప్లేయింగ్ 11లో భాగంగా ఉన్నాడు. విరాట్ 62 మ్యాచ్‌ల విజయాల్లో భాగమయ్యాడు. సచిన్ రికార్డును బద్దలు కొట్టే అవకాశం ఉంది కానీ విరాట్ రిటైర్ అయితే వెనుకబడిపోతాడు.భారత్ గెలిచిన టెస్ట్ మ్యాచులలో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచే అవకాశం కూడా ఉంది. సచిన్ టెండూల్కర్ 72 టెస్టుల్లో 113 ఇన్నింగ్స్‌ల్లో 5946 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4746 పరుగులు చేశాడు. సచిన్ రికార్డును బద్దలు కొట్టాలంటే కోహ్లీకి 1201 పరుగులు అవసరం.ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. భారత మాజీ కెప్టెన్ 40 మ్యాచ్‌ల్లో 2716 పరుగులు చేశాడు. రోహిత్ రిటైర్ అయ్యాడు. విరాట్ 46 మ్యాచ్‌ల్లో 2617 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. ఒకవేళ విరాట్ రిటైర్ అయితే రోహిత్ రికార్డు చెక్కు చెదరకుండా ఉంటుంది.

## ఒక్క బంతి కూడా ఆడకుండానే 10 మంది ఔట్!

కెట్ ఫన్నీ గేమ్. చివరి బంతి వేసే వరకు దాని గురించి ఏమీ చెప్పలేము. ప్రతిరోజూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. పాత రికార్డులు బద్దలవుతున్నాయి. మహిళల %ట%20 ప్రపంచ కప్ ఆసియా క్వాలిఫైయర్‌లో, %ఖూజు% క్రికెట్ జట్టు నుండి 10 మంది బ్యాట్స్‌మెన్ రిటైర్ కావడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచారు. ఒకేసారి 10 మంది బ్యాట్స్‌మెన్ రిటైర్ కావాలని నిర్ణయించుకున్నారు. ఒకానొక సమయంలో ఆ జట్టు ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా 192 పరుగులు చేసింది. ఆ తర్వాత వారు ఖతార్‌ను 29 పరుగులకే ఆలౌట్ చేసి పెద్ద విజయాన్ని నమోదు చేశారు.మహిళల %ట%20 ప్రపంచ కప్ ఆసియా క్వాలిఫయర్ 2025 మ్యాచ్‌లో ఖతార్‌ను 163 పరుగుల తేడాతో ఓడించి %ఖూజు% మహిళలు పెద్ద విజయాన్ని నమోదు చేశారు. 10 మంది ఆటగాళ్ళు రిటైర్ కావాలని నిర్ణయించుకోవడం ఇదే మొదటిసారి. వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని యుఎఇ ఈ నిర్ణయం తీసుకుంది.

వర్షం ఆ ఆనందాన్ని చెడగొడుతుందని అతను భావించాడు. అందుకే అతను 192 స్కోరు వద్ద 10 మంది ఆటగాళ్లను రిటైర్ చేయాలని నిర్ణయించుకున్నాడు. టెస్టుల మాదిరిగా కాకుండా, %ట%20లో ఇన్నింగ్స్‌ను ప్రకటించే అవకాశం లేదు. అందుకే అందరు బ్యాట్స్‌మెన్‌లు స్వయంగా రిటైర్ అయ్యారు. మొదట బ్యాటింగ్ చేసిన యుఎఇ కేవలం 16 ఓవర్లలో 0 వికెట్లకు 192 పరుగులు చేసింది, కెప్టెన్ ఇషా ఓజా 55 బంతుల్లో 113 పరుగులు మరియు తీర్థ సతీష్ 74 పరుగులు చేయడంతో. టీ20 ఇంటర్నేషనల్స్‌లో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసే అవకాశం లేదు. అటువంటి పరిస్థితిలో, %ఖూజు% తెలివిగా తమ బ్యాట్స్‌మెన్‌లను ఒక్కొక్కరిని క్రీజులోకి రానిచ్చి, ఒకరి తర్వాత ఒకరు రిటైర్ అయ్యారు. మే 10న టెర్డ్‌థాయ్ క్రికెట్ గ్రౌండ్‌లో మ్యాచ్ జరుగుతున్నప్పుడు, బ్యాంకాక్‌లో వర్షపు అంచనా 50 శాతానికి పైగా ఉంది. దూకుడుగా బ్యాటింగ్ చేసిన తర్వాత, %ఖూజు% బౌలింగ్‌లో కూడా అద్భుతంగా రాణించింది. అతను 11.1 ఓవర్లలో కేవలం 29 పరుగులకే ఖతార్‌ను అవుట్ చేశాడు. మిచెల్ బోథా 3 వికెట్లు, కేటీ థాంప్సన్ 2 వికెట్లు పడగొట్టారు. కాబట్టి %ఖూజు% 163 పరుగుల తేడాతో అద్భుతమైన విజయాన్ని సాధించింది. %ఖూజు% ఇప్పుడు రెండు పెద్ద విజయాలతో గ్రూప్ %దీ%లో అగ్రస్థానంలో ఉంది మరియు అర్హత దిశగా పయనిస్తోంది.

## నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్





టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.

## బెంజ్ సినిమాలో ప్రియామోహన్



లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే.

కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు-.. ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయొలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలెక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609